ప్రభుత్వ ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించకపోతే చర్యలు తప్పవు

సమీక్షా సమావేశంలో చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వెల్లడి

విశాలాంధ్ర-మెరకముడిదాం: మండలంలో పనిచేస్తున్న అన్ని శాఖలు ప్రభుత్వ ఉద్యోగులు సక్రమంగా విధులు నిర్వహించాలని, అలా చేయని ఉద్యోగులపై చర్యలు తప్పవని జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు హెచ్చరించారు. శనివారం స్థానిక మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపిడిఓ ఎం రత్నం అధ్యక్షతన అన్ని శాఖలు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ముందుగా గృహనిర్మాణ శాఖపై సమీక్ష నిర్వహించగా మండలానికి జగనన్న ఇళ్ళు ఎన్ని మంజూరు అయ్యాయి, ఏ దశలో వున్నాయని ఏ ఇ వెంకటరమణ ను అడిగారు. అందుకు ఏ ఇ స్పందిస్తూ మండలానికి 1,972 ఇల్లులు మంజూరు అయ్యాయని, వాటిలో 396 లే అవుట్ లు,1,576 సొంత స్థలాలు ఇల్లులు అని తెలిపారు. ఇల్లుల నిర్మాణం ప్రాప్తికి బిల్లులు చెల్లించటం జరుగుతుందని చైర్మన్ కు వివరించారు. ఇంకా పెండింగ్ వున్న బిల్లులును వెంటనే లబ్దిదారులకు చెల్లించాలని ఏఇ కి సూచించారు. అలాగే గ్రామీణ నీటి పారుదల శాఖపై సమీక్ష నిర్వహించారు. జెజెఎం, నాడు నేడు పనులపై ఏఇ పార్వతి ని చైర్మన్ అడిగారు. అందుకు ఆమె స్పందిస్తూ జెజెఎం, నాడు నేడు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని త్వరలోనే పూర్తి అవుతాయని ఆమె తెలిపారు. రెవిన్యూ శాఖపై తహసీల్దార్ విజయ్ భాస్కర్ ను చైర్మన్ అడుగగా రీసర్వే అన్ని పంచాయతీలో ప్రారంబిచామని, ఇంకా బుధరాయవలస, పెదరవ్వాం లో రీ సర్వే ప్రారంభించాలిసి ఉందని తెలిపారు. వ్యవసాయ శాఖ పై సమీక్ష నిర్వహిస్తూ ఖరీఫ్‌లో ఎన్ని ఎకరాలు వరి పంట నష్ట పోయిందని ఏఓ శ్రావణ్ తేజ ను ప్రశ్నించారు. అందుకు ఏఓ మాట్లాడుతూ ఖరీఫ్ లో 1,472 ఎకరాలు వరి పంట నష్టపో యినట్లు నివేదిక తయారు చేయటం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతీ రోజు మూడు లేక నాలుగు సచివాలయంలును పరిశీలించాలని ఎంపిడిఓ ను ఆదేశించారు. ప్రజలు నుండి ఎటువంటి వినతులు వచ్చినా సచివాలయం సిబ్బంది అర్హులైతే పథకానికి ఆన్ లైన్ చేయటం, అనర్హులు అయితే సమస్య ఏమిటి అన్నది సదరు దరఖాస్తుదారుడు కు విపులంగా వివరించాలన్నారు. ప్రజలు ముంగిటకే సేవలు అందించాలన్న ఉద్దేశ్యం తో సచివాలయం వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరిగింది అన్నారు. అందుకు సచివాలయం సిబ్బంది ప్రజలు వద్దకు వెళ్లాలని సూచించారు. సచివాలయం సిబ్బంది పై ప్రజలు నుండి ఫిర్యాదులు అందితే సహించేది లేదని హెచ్చిరించారు. ఈ కార్యక్రమం లో మండల వైసీపీ నాయకులు టి వేణుగోపాలరావు, కె వెంకటరావు, ఎస్ వెంకటరమణ రాజు, బి నరేష్, కె శివరామకృష్ణ ప్రసాద్, పి కృష్ణమూర్తి, సూర్యనారాయణరాజు (పులిరాజు), అన్ని శాఖలు అధికారులు, సచివాలయం సిబ్బంది, గ్రామకార్యదర్శులు, సర్పంచ్ లు, ఎంపిటిసి లు, తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభం

రోజుకు ఆరు గ్రామాలకు ప్రచార రథాలు

విశాలాంధ్ర-విజయనగరం: వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించడం, అర్హులందరికీ అందించడమే లక్ష్యంగా కేంద్రప్రభుత్వం రూపొందించిన వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర శనివారం జిల్లాలో ప్రారంభమయ్యింది. దీనికోసం జిల్లాకు ఆరు అత్యాధునిక ప్రచార రథాలు రాగా, ఇవి తొలిరోజు రాజాం మండలం అంటకాపల్లి, విఆర్ అగ్రహారం, ఎన్.కోట మండలం సీతారామపురం, రేవళ్లపాలెం, విజయనగరం మండలం బియ్యాలపేట, ముడిదాం, నెల్లిమర్ల మండలం పారసాం, పెద బూరాడపేట, గంట్యాడ మండలం రామవరం, సిరిపురం, దత్తిరాజేరు మండలం భూపాలరాజపురం, టి.బూర్జవలసలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎల్ఇడి స్క్రీన్‌ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు. విద్యార్థులు, స్థానిక కళాకారులు, స్వయం సహాయక సంఘ సభ్యులు ఆలపించిన స్వచ్ఛత గీతాలను ప్రసారం చేశారు. గంట్యాడ మండలంలో నిర్వహించిన యాత్రలో జిల్లా నోడల్ ఆఫీసర్, జెడ్‌పి సిఇఓ కె.రాజ్‌కుమార్ పాల్గొన్నారు. జిల్లాకు ఆరు రథాలు వచ్చాయని, ఒక్కో రథం రోజుకు రెండు గ్రామాల్లో పర్యటిస్తుందని, మొత్తం ఆరు రూట్లను రూపొందించామని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి ఈ కార్యక్రమానికి రాష్ట్రస్థాయి నోడల్ అధికారిగా, కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని చెప్పారు. జిల్లాస్థాయిలో 37 మంది అధికారులతో కమిటీని ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమం లో పిఎం ఆవాజ్ యోజన, పిఎం గరీబ్ కల్యాణ్ అన్న యోజన, ఆయుష్మాన్ భారత్, పిఎం ఉజ్వల్ యోజన, పిఎం విశ్వకర్మ, పిఎం కిసాన్ సమ్మాన్, స్వమిత్వ, జన్ ధన్ యోజన, అధికారులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

భూమి అప్పగించేందుకు రియల్టర్ల నిరాసక్తి

పట్టు వదలని అట్టాడ గ్రామ సర్పంచ్

విశాలాంధ్ర-జామి: మండలంలోని అట్టాడ గ్రామ పంచాయితీ పరిదిలో దాదాపు ఆరేళ్ళ క్రితం నిర్మించిన ఓ లేఅవుట్‌కు సంభందించి నిభందనల మేరకు పంచాయితీకి రిజిస్ట్రేషన్ చేసిన భూమిని అప్పగించేందుకు రియల్టర్లు నిరాసక్తి చూపిస్తున్నారు. ఈవిషయమై విశాలాంధ్రలో వెలువడిన కథనానికి అధికారులు స్పందించి లేఅవుట్ ప్రతినిధులతో మాట్లాడారు. దాదాపు 33 ఎకరాలలో లేఅవుట్ వేయగా, అందులో 3 ఎకరాల వరకు స్థలాన్ని పంచాయితీకి రిజిస్ట్రేషన్ చేసారు. కానీ ఆరేళ్ళగా ఈస్థలాన్ని పంచాయితీకి అప్పగించడంలేదు. దీనిపై గ్రామ సర్పంచ్ పోతల అమ్మన్నదొర అధికారులకు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు లేఅవుట్ ప్రతినిధులతో జరిపిన చర్చల వలన ఫలితం లేకుండా పోయిందని తెలుస్తోంది. తాము లేఅవుట్‌లో కొన్ని స్థలాలను అమ్మకం చేయలేదని, ఇప్పుడు పంచాయితీ స్థలాన్ని అప్పగిస్తే మిగిలిన ఫ్లాట్లు అమ్ముడుపోవని చెబుతున్నారు. నిభందనల మేరకు 5 ఏళ్ల దాటిన అనంతరం పంచాయితీకి స్థలాన్ని అప్పగించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. కానీ ఎట్టి పరిస్థితిల్లోను తాము అప్పగించేది లేదని లేఅవుట్ ప్రతినిధులు తెగేసి చెప్పినట్లుగా ఇవోపిఆర్‌డి శ్రీదేవి చెబుతున్నారు. దీనిపై ఉన్నతాధికారులతో మాట్లాడి తగిన చర్యలు చేపడతామని చెప్పారు. మరోవైపు తమ గ్రామంలో లేఅవుట్ వేసిన రియల్ వ్యాపారులపై గ్రామ సర్పంచ్ మాత్రం పట్టువదలకుండా పోరాడుతున్నారు.

లింగ వివక్షతను నిర్మూలిద్దాం

మహిళలపై హింసను అరికడదాం : డిఆర్డిఏ పిడి కల్యాణ చక్రవర్తి

విశాలాంధ్ర-విజయనగరం: స్త్రీ, పురుషులిద్దరూ సమానమేనని, లింగ వివక్షతను నిర్మూలించాలని డిఆర్‌డిఏ పిడి ఎ.కల్యాణ చక్రవర్తి పిలుపునిచ్చారు. లింగ ఆధారిత హింసను ఆయన ఖండించారు. స్త్రీపురుషులిరువురూ సమానమేనని, బాలికా విద్యను ప్రోత్సహించాలని, రక్త హీనతను నివారిం చాలని, బాల్య వివాహాలను నివారించాలన్న లక్ష్యాలతోబాటు లింగ ఆధారిత హింసకు వ్యతిరేకంగా శనివారం నుంచి డిసెంబరు 22 వరకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక జాతీయ కార్యక్రమాన్ని రూపొందించింది. దీనిలో భాగంగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాల మేరకు సెర్ప్ ఆద్వర్యంలో స్థానిక డిఆర్‌డిఏ కార్యాలయం నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్‌డిఏ పిడి కల్యాణ చక్రవర్తి మాట్లాడుతూ, ఈ ప్రత్యేక ప్రచార కార్యక్రమంలో భాగంగా వారానికో అంశంపై విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహిస్తామని చెప్పారు. తమ శాఖతోపాటు మహిళా శిశు సంక్షేమశాఖ, ఇతర సోదర శాఖల సమన్వయంతో ఈ ప్రచార కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. జెండర్ ఆధారిత హింసను ప్రతీఒక్కరూ వ్యతిరేకించాలని, బాల్య వివాహాలను నిర్మూలించాలని, స్త్రీవిద్యను ప్రోత్సహించాలని కోరారు. ప్రచార కార్యక్రమాల్లో ప్రతీఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ అధికారులు, సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

లింగవివక్షకు వ్యతిరేకంగా ర్యాలీ

గంట్యాడ : మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా గంట్యాడ మండలంలో అన్నిగ్రామాలలో లింగ వివక్షత కు వ్యతిరేకంగా జరిగిన జాతీయ కార్యక్రమంలో భాగంగా వైయస్సార్ క్రాంతిపదం వెలుగు ఏపీఎం శ్రీనివాస్ అధ్యక్షతన మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ర్యాలీ, ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం మండల మహిళా సమాఖ్య కార్యాలయం నుండి కొటారుపల్లి గ్రామ పురవీధుల గుండా విజయనగరం తాటిపూడి (కొటారుపల్లి జంక్షన్) గ్రీన్ హైవే రోడ్డుపైన ఆ మానవహారం చేపట్టి మహిళలకు వ్యతిరేకంగా జరుగుతున్న హింసపై నినాదాలు చేస్తూ భారీగా ర్యాలీ నిర్వహించారు. మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ ఆఫ్ ఇండియా వారి నిర్వహించిన వేబ్ కాస్ట్ కార్యక్రమాన్ని స్వయం సహాయక సంఘం మహిళలు ఓబి సభ్యులు వీక్షించడం జరిగినది.వైస్సార్ క్రాంతిపదం కార్యాలయంలో బాల్య వివాహరహిత భారతంఅనే పోస్టర్‌ను కైలాస సత్యర్థి బాలలు ఫౌండేషన్, యూత్ క్లబ్ బెజ్జిపురం వారిసౌజన్యంతో విడుదల చేశారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ క్రాంతి పదం ఏపిఎం శ్రీనివాస్ బెజిపురం యూత్ క్లబ్ కోఆర్డినేటర్ చందక పద్మ ఏపిఎం శైలేష్ సీసీలు చినబాబు ముత్యాల నాయుడు అచ్చమనాయుడు గౌరీశ్వరి వైఎస్ఆర్ క్రాంతి పదము సిబ్బంది వివో ఏలు స్వయంసహాయక సంఘ మహిళలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

లింగ వివక్షతపై గ్రామస్థాయి అవగాహన

డెంకాడ: మండల సమాఖ్య ఆఫీస్ కార్యాలయంలో శనివారం లింగ వివక్షతకు వ్యతిరేకంగా జరిగిన ర్యాలీ ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మహిళలతో కాలేజీ పిల్లలతో నిర్వహిం చారు. కార్యక్రమంలో జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్. వి.రామమూర్తి ఎన్జీవోస సంస్థ శివ శంకర్, మండల ఏపీఎం ఎఫ్ పి ఓ సి స లు మహిళలు పాల్గొన్నారు. కార్యక్రమంలో మహిళలచే జెండర్ వివక్ష గూర్చి మానవహారం, ర్యాలీ, ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈ నెల రోజులు చేయవలిసిన అవగాహన కార్యక్రమాలుంటాయన్నారు.



దత్తిరాజేరు : జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ఉపాధి హామీ ఏపీవో అచ్యుతరావు ఆధ్వర్యంలో శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా రోడ్ మీద సాధికారిత అణచివేత కాదు, ప్రేక్షకుడిగా ఉండకండి, లింగ ఆధారిత హంస నుండి బయటపడిన వారి కోసం మాట్లాడండి, నిశ్శబ్దాన్ని విచ్ఛిన్నం చేయండి, హింసను అంతం చేయండి, ప్రతి ఒక్కరూ భయం లేకుండా జీవించడానికి అర్హులు, ఒక స్త్రీ తన హక్కుల కోసం మాట్లాడినప్పుడు,హింస నుండి బయట పడినప్పుడు బాధితురాలుగా చూడకుండా ఆమెను గౌరవంగా చూసుకోండి, లింగ ఆధారత హింస కేవలం మహిళల సమస్య మాత్రమే కాదు,ఇది మన అందర్నీ ప్రభావితం చేసే మానవ హక్కుల సమస్య అని నినాదలతో కూడిన ర్యాలీ నిర్వహించారు. మహిళల పట్ల ఉన్న వివక్షతను, హింసలు జరగకుండా ఉండేందుకు గ్రామాల్లో ప్రతిరోజు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెర్లాం: మండలం లో జెండర్ ఆధారిత హింస కు వ్యతిరేకంగా మహిళా సాధికారత కోసం శనివారం తెర్లాం మండలం కేంద్రము లో ఎంపిడిఓ ఎస్.రామకృష్ణ ఆధ్యర్యంలో పెద్దఎత్తున మహిళా సంఘాలు సభ్యు లు ఏర్పాటు చేసిన జెండర్ అవగాహన కార్యక్రమం ర్యాలీ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది అందురు, అన్ని శాఖల అధికారులు జెడ్పీటీసీ/ఎంపిపి , ఎం పి డి ఓ, ఏ పి ఎం, హరీష్, వై సి బి , ఎన్ జి ఓ, సి ఎస్ డబ్ల్యూ పాల్గొన్నారు.

ఉన్నత స్థాయికి ఎదగాలంటే విద్య ప్రధాన లక్ష్యం కావాలి

టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

విశాలాంధ్ర-లక్కవరపుకోట : చదువుకున్న ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలంటే మరింత మెరుగైన విద్యను అభ్యసించాలని ఆ దిశగా లక్ష్యం పెట్టుకోవాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గొంప కృష్ణ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శాఖా గ్రంధాలయమునకు సుమారురూ " 20,000 లు విలువచేసే పోటీ పరీక్ష పుస్తక సామాగ్రిని శాఖా గ్రంధాల అధికారి బీ మేరీ నిర్మల కి అందజేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి విద్య ఎంత అవసరమని విద్యా బ్రతకబాటు చూపుతోందని అన్నారు గ్రంథాలయం అనేది విద్యాలయం విద్యాలయంలో పుస్తక పఠనం చేసి పట్టుదలతో కృషితో చదువుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని. కార్యక్రమంలో రాయవరపు చంద్రశేఖర్, గనివాడ సతీష్, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

ఇల్లు ప్రారంభించకపోతే రద్దు చేస్తాం

విశాలాంధ్ర-గజపతినగరం: ఇల్లు ప్రారంభించక పోతే రద్దు చేయడం జరుగుతుందని గజపతినగరం మండల ప్రత్యేక అధికారి రమేష్ హెచ్చరించారు గజపతినగరం మండలంలోని పురిటిపెంట గ్రామ సచివాలయంలో లబ్దిదారులతో సమావేశం నిర్వహించారు నిర్మాణాలు డిసెంబర్ నెలాఖరులోగా ప్రారంభించక పోతే రద్దు చేయడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషోర్ కుమార్ హౌసింగ్ డి ఈ ఏఈ సర్పంచ్ విజయలక్ష్మి పంచాయతీ కార్యదర్శి జనార్దన్ రావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు పోర్ట్ సిటీ విద్యార్థులు



విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : రూరల్ స్కేటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఈనెల 14 నుండి 18 వరకు విశాఖలో నిర్వహించిన స్కేటింగ్ మీట్లో పట్టణంలో పోర్ట్ సిటీ పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతున్న నిత్యప్రియ 5-7 వయసు విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచింది అలాగే ఆరవ తరగతి చదువుతున్న కౌశిక్ 11 సంవత్సరాలు భాగంలో ఒక బంగారు, రెండు కాంస్య పథకాలు సాధించారు. అత్యుత్తమ ప్రతి కనబరిచిన వీరు చెన్నైలో జరగబోయే రూరల్ స్కేటింగ్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన అభినందన కార్యక్రమంలో చైర్మన్ కెఏపి రాజు (శివ) మాట్లాడుతూ పోర్ట్ సిటీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు జాతీయస్థాయి స్కేటింగ్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమన్నారు రానున్న కాలంలో వీరు మరెన్నో విజయాలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ చంటి, ప్రిన్సిపల్ రోయి నా ఖాన్ , డైరెక్టర్లు మధు, అశోక్, నీలిమ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ధర్మవరం హైస్కూల్ విద్యార్థి

విశాలాంధ్ర-శృంగవరపుకోట : శృంగవరపు కోట మండలం, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి పట్నాన సత్యన్నారాయణ ఎస్ జి ఎఫ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ (పరుగు) పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములు శనివారం తెలిపారు. సత్యనారాయణ విజయనగరంలోని రాజీవ్ గాంధీ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలలో ప్రతిభ కనబరిచి సత్యన్నారాయణ ఎంపికయ్యాడని చెప్పారు. ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరగబోవు రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్-19 అథ్లెటిక్స్ పోటీలలో విజయనగరం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడని శ్రీరాములు తెలిపారు. ఎంపికైన క్రీడాకారులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బంగారు ఉమామహేశ్వరరావు, ఉపప్రధానోపాధ్యాయులు సగుబండి శివరామకృష్ణ, ఫిజికల్ డైరెక్టర్ లోకిరెడ్డి కృష్ణ, రహీం షేక్‌లాల్, పొట్నూరు శివాజీ, సబ్బావరపు సతీష్, తమ్మినేని రాజేష్, కృష్ణంరాజు, బుర్ర జయ, ఇతర ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో కూడా మంచి పేరు ప్రఖ్యాతులు కనబరచాలని, ఇటు పాఠశాలకు.. జిల్లాకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

మంత్రి బొత్స ఆరోగ్యంపై కుదుటపడటంతో ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-గుర్ల : మండలంలో అచ్చుతాపురం షిరిడి సాయిబాబా టెంపుల్ దగ్గర ఎంపీటీసీ బుర్లె జోగి నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. సుమారు 600 మందికి అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో బుర్లె రామక్రిష్ణ, శేరిపేట పీఠం స్వామీలు సాయిబాబా భక్తులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు గంగరాజు

నెల్లిమర్ల: మండలంలోని అలుగోలు ఉన్నత పాఠశాలకు చెందిన సక్కెళ్ల గంగరాజు జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. గంగరాజు అండర్ 14 రాష్ట్ర స్థాయి కబడ్డీ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గంగరాజు జార?ండ్‌లో నిర్వహించనున్న అండర్ 14 జాతీయ స్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొంటారు. ఈ సందర్భంగా గంగరాజుకి కోచ్ గా వ్యవహరించిన పీడీలు సూర్యారావు, షరీఫ్ ని హెచ్ఎం జీఎస్ కాంతారావు శనివారం అభినందించారు.

ఫ్లై ఓవర్ వంతెన సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ఫ్లైఓవర్ వంతెన పై సమస్యలు పరిష్కరించాలని సిపిఎం పట్టణ కార్యదర్శి గొర్లి వెంకటరమణ, కమిటీ సభ్యులు పాకల సన్యాసిరావు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పై వంతెన నిర్మాణం జరిగినప్పటికీ వంతెన కిందన ఇరువైపులా రోడ్డు వైశాల్యంగాలేదని, టౌన్ రైల్వేస్టేషన్ నుండి ప్రయాణికులు వివిధ గ్రామాలు పట్టణానికి చేరుకోవాలంటే చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందని కావున పై వంతెన కింద దక్షిణ రోడ్డు వైశాల్యం చేయాలని, పై వంతెనకు రేల్వేప్లాట్ ఫారాలకు మెట్లు నిర్మాణం చేస్తే బాగుంటుందని అన్నారు. అలాగే కొత్తవలస వంతెన డౌన్లో బస్సు షెల్టర్ నిర్మించాలని త్వరలో దీనిపై కార్యాచరణ రూపందిస్తామని ప్రజలంతా సహకరించాలని కోరారు.

53.89 ఎకరాల డి.పట్టాభూముల పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే జోగారావు



విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని చినఅంకలంలో 128 మందికి, జగన్నాథపురంలో నలుగురుకు, నీలకంఠాపురంలో 11మందికి, నిడగల్లులో 116 మందికి, పాపమ్మవలసలో 13మందికి, సూరమ్మపేట గ్రామానికి చెందిన 34మందికి కలిపి మొత్తం 306 మంది సాగుదారులకు 53.89ఎకరాల అనధికార డి.పట్టా భూముల పత్రాలను ఎమ్మెల్యే జోగారావు లబ్ధిదారులకు అందజేసారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంవద్ద ఏర్పాటుచేసిన కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు పంపిణీచేసి, ప్రభుత్వం కల్పిస్తున్న ప్రాధాన్యతను వివరించారు. వాటిని సాగుచేసి అభివృద్ధి చెందాలని కోరారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఎన్వీ రమణ, ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి, వైస్ ఎంపిపి సూర్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు బొంగు చిట్టిరాజు, ఎంపీటీసీలు బురిడి సూర్యనారాయణ, కిరణ్ కుమార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఆర్ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల ప్రజాప్రతినిదులు, నాయకులు, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది, గ్రామరెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎల్విన్‌పేట అగ్నిమాపక కేందాన్ని ఫైర్ ఆఫీసర్ ఆకస్మిక తనిఖీ



విశాలాంధ్ర-పార్వతీపురం/గుమ్మలక్ష్మీపురం: గుమ్మలక్ష్మీపురం మండలం ఎల్విన్‌పేట ఫైర్ స్టేషన్ ను రీజనల్ ఫైర్ ఆఫీసర్ నిరంజన్ రెడ్డి ఆకస్మిత తనిఖీచేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. స్టేషన్ రికార్డులను ఫైర్‌స్టేషన్ రూంలు, బాత్ రూంలు, వాటర్ ట్యాంక్ వాహన మెటీరియల్ ఎలా పనిచేస్తున్నాయో వివరాలు అడిగి తెలుసుకొని పరిశీలించారు. సిబ్బంది ఫిట్‌నెస్ ను ఉద్దేశించి వారితో కొన్ని రకాల డ్రిల్ చేయించారు. ఆయన వెంట పార్వతీపురం మన్యం జిల్లా డీఎఫ్ఓ శ్రీనుబాబు, ఎల్విన్ పేట ఫైర్ స్టేషన్ ఎస్ఐ శ్రీరామ్ ఉన్నారు.

భూమిలేని నిరుపేదలకు డీ-పట్టా భూమి పత్రాలు పంపిణీ

విశాలాంధ్ర-పార్వతీపురం: రాష్ట్రంలోగల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను ఆర్థికంగా మెరుగైన స్థితికి చేర్చడమే లక్ష్యంగా సీఎం వైయస్ జగన్ భూ పంపిణీ కి శ్రీకారం చుట్టారని, రాష్ట్రవ్యాప్తంగా 46,463.82 ఎకరాలను వ్యవసాయంకోసం 42,307 మందికి డి.పట్టాలుగా ఇస్తామని ఎమ్మెల్యే జోగారావు తెలిపారు.శనివారం మండలంలోని 70మంది భూమి లేని నిరుపేదలకు 99.56 ఎకరాల భూమికి సంబంధించి డి పట్టా పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శివన్నారాయణ, మండల ప్రజా ప్రతినిదులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శిశు మరణాల నివారణకు వైద్య సిబ్బంది కృషిచేయాలి

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జగన్నాథరావు

విశాలాంధ్ర-పార్వతీపురం/బెలగాం : శిశు మరణాల నివారణకు వైద్య సిబ్బంది కృషిచేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన శిశు మరణాలపై ఉప జిల్లా స్థాయి కమిటీ సమావేశం గిరిమిత్ర సమావేశ మందిరంలో డాక్టర్ జగన్నాథరావు అధ్యక్షతన శనివారం నిర్వహించారు. కమిటీ సభ్యులు ఆయా ఆరోగ్య కేంద్రాలకు సంబందించిన శిశు మరణాలపై, అందుకు గల కారణాలు విశ్లేషించారు. వైద్యాధికారి, సూపర్ వైజర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్త, అంగన్వాడీ సిబ్బంది అందించే వైద్య సేవలపై, అదేవిధంగా రిఫర్ చేసిన ఆసుపత్రుల్లో చికిత్స వివరాలపై ఆరా తీసి, గర్భస్థ కాలంలోనూ, ప్రసవానంతరం శిశు ఆరోగ్య సంరక్షణ, పర్యవేక్షణ వివరాలు రికార్డులో తనిఖీ చేసి కారణాలను విశ్లేషించారు. ఈ సందర్భంగా డాక్టర్ జగన్నాథరావు మాట్లాడుతూ ఐదేళ్ళ లోపు పిల్లల ఆరోగ్య పర్యవేక్షణను వైద్య సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది సమన్వ యంతో పనిచేసి ఏ చిన్న ఆరోగ్య సమస్య గుర్తించినా వెంటనే నివారణ చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి (డిఐఓ) డాక్టర్ టి. జగన్మోహనరావు మాట్లాడుతూ శిశు మరణాలను తగ్గించే లక్ష్యంగా వైద్యారోగ్య శాఖ ప్రవేశ పెట్టిన సాన్స్ కార్యక్రమం ద్వారా వైద్య సిబ్బంది పక్కగా సర్వే చేసి ఐదేళ్ళ లోపు పిల్లల్లో న్యూమోనియా తదితర శ్వాస సంబంధమైన వ్యాదులను గుర్తించి చికిత్స అందజేయాలన్నారు. సకాలంలో పిల్లలకు టీకాలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ బి. వాగ్దేవి, స్త్రీ శిశు సంక్షేమ శాఖాధికారి ఎంఎన్ రాణి, పిల్లల వైద్య విభాగ అధిపతి, డాక్టర్ ఎస్.వి రమణమూర్తి, ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఎం.వినోద్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎం. సంధ్య, డిపిహెచ్ఎన్ఓ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణ మన బాధ్యత : ప్రాంతీయ అగ్నిమాపక అధికారి నిరంజన్ రెడ్డి

విశాలాంధ్ర-బెలగాం : అగ్నిప్రమాదాల నివారణ మన బాధ్యతని ప్రాంతీయ అగ్నిమాపక అధికారి డి. నిరంజన్ రెడ్డి అన్నారు. శనివారం పార్వతీపురం అగ్నిమాపక కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బంది దేహధారుఢ్యం, అగ్నిమాపక పరికరాల పనితీరును పరిశీలించారు. అగ్ని ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత మనపైనే ఉందని, అగ్నిప్రమాదాల పట్ల పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో పాటు పట్టణాలు, గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలని సిబ్బంది నుద్దేశించారు. సాంకేతికత పెరుగుతున్న నేపద్యంలో టీమ్ వర్క్ చేయాల్సిన అవసరం ఉందని, విధి నిర్వహణలో క్రమశిక్షణ, స్నేహభావాన్ని కలిగి ఉండాలని ప్రమాదాలను నివారించడంలో మీరంతా ఆదర్శంగా నిలవాలన్నారు. ఈసందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్రంలో గల పాత జిల్లాలతో పాటు నూతనంగా ఏర్పడ్డ జిల్లాలలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.250 కోట్లు మంజూరు కానున్నట్లు తెలిపారు. తన రీజియన్ పరిధిలో గల విశాఖపట్నం జిల్లాలో 3, విజయనగరం జిల్లా నాతవలస, అల్లూరి సీతారామరాజు జిల్లా అరకు, చింతూరులలో నూతన అగ్నిమాపక కేంద్రాలను నిర్మించనున్నట్లు తెలిపారు. మన్యం జిల్లా కేంద్రంలో కార్యాలయం, అగ్నిమాపక కేంద్ర ఆధునీకరణ నిర్మాణాలకు రూ.3 కోట్లు, పాలకొండ పంచాయతీ కేంద్రంలో రూ.2 కోట్లతో అగ్నిమాపక కేంద్రాన్ని ఆధునీకరించడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. రీజియన్ పరిధిలోని 8 జిల్లాల్లో 150 మంది నుండి 200 వరకు డ్రైవర్లు, అగ్నిమాపక సిబ్బంది అవసరమని, ప్రభుత్వానికి నివేదిక అందించడం జరిగిందన్నారు. ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనేందుకు రీస్క్యూ పరికరాల కోనుగోలుకు రూ.10 లక్షలు ఖర్చు చేస్తున్నామని, అగ్నిప్రమాదాల నివారణకు ఆధునికరణలో భాగంగా డ్రోన్ లను వాడుకలోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా అగ్నిమాపక అధికారి కె. శ్రీనుబాబు, పార్వతీపురం అగ్నిమాపక అధికారి పి. పైడిరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

టిడ్కో ఇళ్లను పంపిణీ చెయ్యాలి

నాలుగేళ్ళుగా లబ్ధిదారులు మోసగిస్తూ వస్తున్న వైసిపి

సంధ్యారాణి, ఆర్పి భంజ్‌దేవ్



విశాలాంధ్ర-సాలూరు టౌన్: నాలుగు సంవత్సరాల నుంచి నిరుపేదలకు టిక్కో ఇళ్లు ఇవ్వకుండా మోసగిస్తున్న జగన్ ప్రభుత్వం అని టిడిపి పోలిట బ్యూరో సభ్యురాలు జి.సంధ్యారాణి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్పి. భంజ్‌దేవ్ విమర్శించారు. శనివారం సాలూరు పట్టణం గుమడం వద్ద ఉన్న టిడ్కో జగనన్న కాలనీ ను టిడిపి శ్రేణులతో కలిపి సందర్శించారు. ఈ సందర్భంగా జి. సంధ్యారాణి మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ఇంతవరకు ఇల్లు పూర్తి అయిన ఇవ్వకుండా పేద ప్రజలను మభ్యపెడుతుందని అన్నారు. కోర్టు పార్టీ రంగులు వేయకూడదని చెప్పినా ఈ వైసీపీ ప్రభుత్వం కోర్టు మాటలు ధిక్కరించి రంగులు వేసుకుంది. జగన్ ప్రభుత్వం రంగులకే పరిమితం అవుతుందా..? అలాగే మేము టిడ్కో ఇల్లులు ఇవ్వము జగనన్న ఇల్లులు ఇస్తాము అని ఈరోజు అవి కూడా ఇవ్వకుండా లబ్ధిదారులు మోసగిస్తూ వస్తుందని ఘాటుగా ప్రశ్నించారు. ఇంతవరకు చంద్రంపేట వద్ద ఉన్న జగనన్న కాలనీ ఇల్లులను ఇంతవరకు లబ్ధిదారులకు అందించలేదు. రోడ్డు, కరెంటు, త్రాగునీరు సౌకర్యాలు కనిపించలేదు అన్నారు. ప్రభుత్వం అందించిన సిమెంట్ తో కొందరు పునాదులు వేసుకున్న నాసిరకం కావడంతో ఇల్లు నిలబడుతూ అని అన్నారు. ఇంత జరుగుతున్న నాలుగుసార్లు గా ఎమ్మెల్యేగా గెలిచి ఈరోజు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిగా ఉన్న లబ్ధిదారులకు ఇల్లులు అందించకుండా నిస్సహాయ స్థితిలో ఉన్నారని అన్నారు. మాటల కోటలో దాటుతాయి గాని చేతల్లో ఉండవని విమర్శించారు. కావున సొంతింటి కల నిర్మించుకోవాలనే ప్రతి పేదవాడి కలను నెరవేర్చాలని టిట్కో ఇల్లులు పంపిణీ చేయాలని మరియు జగనన్న కాలనీ నిర్మాణం వేగవంతం చేయాలని టిడిపి శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు నిమ్మాది తిరుపతిరావు కార్యకర్తలు పాల్గొన్నారు.

దిగువ కైరాడలో దాహం కేకలు...

విశాలాంధ్ర-కురుపాం : దిగువ కైరాడ గ్రామానికి త్రాగునీటి బోరు వేసి గిరిజన ప్రజలకు తాగునీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం మన్యం జిల్లా కమిటీ సభ్యులు కోరాడ ఈశ్వరరావు అధికారులకు డిమాండ్ చేశారు. శనివారం మండలంలో మొం డెంఖల్ ల్ పంచాయతీలో గల దిగువ కైరాడ గ్రామాన్ని ఆయను సందర్శించి అక్కడ గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు కిలోమీటరనర దూరం వెళ్లి త్రాగునీరుని తెచ్చుకుంటున్నారని వర్షాలు పడినప్పుడు నీరు తేవడానికి ఇబ్బందులు పడుతూ త్రాగే నీరు లేని పరిస్థితి ఒక్కొక్క రోజు ఏర్పడుతుందని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకొని వినతి పత్రాలు అందించిన వారికి తాగునీటి సమస్య పరిష్కారం కాలేదని కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు త్రాగునీటి సమస్యను పరిష్కరించకపోతే సచివాలయ మండల కేంద్రాల్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి త్రాగునీటి సమస్య పరిష్కారమయ్యే వరకు కృషి చేస్తామని అన్నారు. అనంతరం గ్రామస్తులతో కలిసి ఖాళీ బిందులు పట్టుకుని నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు బిడ్డక ఎరుగో, బిడ్డక తురకన్నా, పి.మణిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళపై హింసను అరికడదాం

విశాలాంధ్ర-కొమరాడ: మండల సమాఖ్య కార్యాలయం లో జెండర్ వివక్ష కు వ్యతిరేకంగా జాతీయ స్థాయి జెండర్ ప్రచారణ కోసం 25-11-2023 నుండి 22-12-2023 వరకు నెల రోజులు పాటు గ్రామ స్థాయి లో మరియు మండల స్థాయిలో పలుకార్యక్రమాలు నిర్వహించ బడతాయి అందులోమండల ఏపీఎం, సీసీ లు మరియు మహిళలు పాలుగున్నారు ఈ కార్యక్రమం లో మహిళలు చే జెండర్ వివక్ష గూర్చి మానవహారం, ర్యాలి, ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ సందర్భంగా వెలుగు ఇంచార్జ్ ఏటీఎం వెంకటరమణ మాట్లాడుతూ 1. మొదటి వారం నవంబర్ 25 వ తేది నుండి డిసెంబర్ 1 వ తేది వరకు జెండర్ ఆధారిత హింస గూర్చి మరియు అంతర్గత పిర్యాదుల కమిటీ ఏర్పాటు చేయాలనీ ప్రణాళిక ఇవ్వడం జరిగింది . 2. రెండో వారం డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 8 వ తేది వరకు బాల్యవివాహాలు గూర్చి పిల్లలు కోసం వివిధ ప్రభుత్వ పథకాలు గూర్చి అవగాహన కలిపించడం, 3. మూడు వ వారం డిసెంబర్ 9 వ తేది నుండి 15 వ తేది వరకు రక్తహీనత పై పోషకాహారం పై అవగాహన ,పోషకాహారం యూనిట్లు గుర్తించడం 4. నాల్గవ డిసెంబర్ 16 వ తేది నుండి డిసెంబర్ 22 వ తేది వరకు ఆడపిల్లలకు విద్య, బాలిక విద్య మరియు వారి భవిషత్తు గూర్చి ప్రతిజ్ఞ ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో ఏ రమేష్ అంగన్వాడి సిబ్బంది సీసీలు ఈవోఏలు విద్యార్థులు పాల్గొన్నారు.

భోగస్ ధృవపత్రాల కేసుల విచారణ

విశాలాంధ్ర-సీతంపేట: బోగస్ ధ్రువపత్రాలకు సంబంధించిన కేసులను ఐటిడిఎ పీవో కల్పన కుమారి శనివారం విచారించారు. ఈ సంధర్భంగా ఫిర్యాదుదారులు, కేసులను ఎదుర్కొంటున్న వారిని విచారించారు. వారి వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించారు. మరిన్ని ధ్రువపత్రాలను సమర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రోసిరెడ్డి, డీడీ మంగవేణి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షకు వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కురుపాం: లింగవివక్షకు వ్యతిరేకంగా స్థానిక వైఎస్సార్ క్రాంతి పథకం ఏపిఎం ఈ.వి.కిషోర్ కుమార్, మండల మహిళా సమాఖ్యల ఆద్వర్యం లో అవగాహనా సదస్సు, ర్యాలీ చేపట్టారు.ఈసందర్భంగా శనివారం కార్యాలయంలో లింగ వివక్షతకు వ్యతిరేకంగా మహిళా సంఘాల సభ్యులతో మొదట గా ప్రతిజ్ఞ చేపట్టారు., తర్వాత జెండర్ వివక్షకువ్యతరేకంగా ర్యాలీ నిర్వహించారు.ఎపిఎం కిషోర్ మాట్లాడుతూ లింగ వివక్షకు వ్యతరేకంగా 25/11/2023 నుండి డిసెంబర్ 22/12/2023 వరకు నాలుగు కార్యక్రమాలపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించడం జరుగు తుందన్నారు. 25/11/2023 పనిప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపులు నివారణ చట్టం 2013 నియమాలు రెండవ వారం: 02/12/2023 నుండి 06/12/2023 వరకు బాల్య వివాహాలు నిర్వవచనం, జెండర్ పై ప్రభావం బాల్య వివాహాలు జరుగకుండా ఉండాలంటే స్వయం సహాయక సంఘాలు పాత్ర, మూడవవారం: రక్త హీనత, 09/12/2023 నుండి 15/12023 వరకు రక్తహీనత అంటే ఏమిటి, గల కారణం లు జాగర్తలు, రక్తహీనత తగ్గింపు గర్భిణీలు, బాలింతలు సంరక్షణ నాలుగో వారం 16/12/2023 నుండి 22/12/2023 వరకు ఆడపిల్లలకు విద్య ఆడపిల్లలకు విద్య యొక్క నిర్వవచనం దోహదపడే అంశాలు ప్రభావం 6స్వయం సహాయకసంఘాలు పాత్ర నాలుగు వారాలు పాటు నిర్వహిస్తారు. కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులు, సీసీ లు శ్రీను, అప్పలనాయుడు, అంగన్ వాడి టీచర్స్, విఓఏ లు పాల్గొన్నారు.

గృహ హింస చట్టంపై జేసీ అవగాహన ర్యాలీ

పార్వతీపురం టౌన్: మహిళలపై గృహ హింసను నిరోదించుటకు గృహ హింస చట్టంపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో మహిళా సంక్షేమ శాఖ డిఆర్‌డిఎ. ఆధ్వర్యంలో ఆర్‌సిఎం జిల్లా క్యార్యాలయ సముదాయం నుండి ర్యాలీ నిర్వహించారు. జాయింటు కలెక్టరు ఆర్. గోవిందరావు ర్యాలీ ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టరు ఆర్.గోవిందరావు మాట్లాడుతూ సమాజంలో లింగవివక్ష ఉండకూడదని, నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాలలో విజయం సాధిస్తున్నారని, చట్టం పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు కల్పించిందని వాటిని సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. ఇంటిలోను, పనిప్రదేశాలలలోను మహళలను గౌరవించాలని, వారి హక్కులను కాపాడాలని తెలిపారు. మహిళల హక్కులను కాపాడేందుకు రూపొందించిన గృహహింస చట్టాలపై ప్రతి ఒక్క మహిళ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ. ప్రోజెక్టు డైరెక్టరు కిరణ్ కుమార్, జిల్లా శిశు సంక్షేమ అదికారి కె.విజయ గౌరీ, మునిసిపల్ కమీషనరు రామప్పలనాయుడు, మహళి సంఘాల సభ్యులు, మహిళలు హాజరైనారు.

లింగవివక్ష లేని సమాజంతో మేలు

ర్యాలీలో ఎంపీడీఓ శేషుబాబు

శృంగవరపుకోట: లింగ వివక్ష లేని సమాజంతో మేలు కలుగుతుందని ఎంపీడీఓ శేషుబాబు అన్నారు. వైఎస్సార్ క్రాంతి పథం సిబ్బంది (వెలుగు) ఆధ్వర్యంలో లింగవివక్ష మాసోత్సవంలో భాగంగా ఎంపిడివో కార్యాలయం నుండి పొదుపు సంఘాల మహిళలు, వెలుగు సిబ్బంది శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ తప్పుడు పద్ధతులను విడిచిపెట్టి, అన్ని లింగాల వారి ప్రాథమిక హక్కులను సమానంగా ఆస్వాదించడానికి మద్దతు ఇవ్వడం 21వ శతాబ్దంలో సరైన చర్య అన్నారు. సమాజంలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, సాధనాలు, నైపుణ్యాలను అందించడం ద్వారా వ్యక్తులను శక్తివంతం చేయడంలో పరిపాలనా సంస్థలు ముందుకు సాగాలని సూచించారు. వివక్ష రహిత దేశాన్ని సాధించడానికి సరైన అడుగు మొదటి నుండి ప్రారంభించడం. దేశం నుండి లింగ వివక్షను నిర్మూలించడానికి చిన్న పిల్లలను చేరుకోవడం, వారికి మంచి విద్యను అందించడం, బాల్య వివాహాలు నిరోధం, మంచి కారణాన్ని ప్రోత్సహించడం వంటివి కొన్ని సరైన చర్యలని వివరించారు. ఈ ర్యాలీలో వెలుగు ఏరియా కోఆర్డినేటర్ ఆదయ్య, ఏపీఎం సురేష్, సిబ్బంది అనూరాధ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల రక్షణకు నిరంతరం పోలీసు శాఖ విధులు

విశాలాంధ్ర-సాలూరు రూరల్: శాంతి భద్రతల రక్షణకు పోలీసు శాఖ నిరం తరం పనిచేస్తున్నదని ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమశాఖా మంత్రి పీడిక రాజన్నదొర తెలిపారు. సాలూరులో నూతనంగా నిర్మించిన రూరల్ పోలీసు స్టేషను భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడు తూ శాంతి భద్రతల రక్షణకు పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తున్నదని, వారు పనిచేసేందుకు అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించుటకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రూరల్ పోలీసు స్టేషను నిర్మాణం నిర్మించుకోవడం జరిగిందని తెలిపారు. పోలీసులు పనిచేయుటకు వారికి చక్కని పనిప్రదేశం కావాలని, అందుకు అనుగుణంగా అన్ని సదుపాయాలతో ఎ.పి. స్టేట్ పోలీసు హౌసింగు కార్పొరేషను వారిచే రెండుకోట్ల యాభై లక్షల రూపాయలతో పోలీసుస్టేషను నిర్మాణం జరిగిందన్నారు. ఈ ప్రాంతం అభివృద్ది చెందుటకు రోడ్లు నిర్మాణం చాలా అవసరమని దానికి రోడ్లు, భవనాల శాఖతో పాటు పోలీసు శాఖ వారి సహకారం కూడా చాలా అవసరమని తెలిపారు. కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు పాకలపాటి రఘువర్మ, జిల్లా కలెక్టరు నిశాంత్ కుమార్, డిఐజి ఎస్. హరికృష్ణ, జిల్లా ఎస్.పి. విక్రాంత్ పాటిల్, దిశ డిఎస్పి హర్షిత, డిఎస్పి శేషాద్రి, పోలీసు హౌసింగు కార్పొరేషను ఇ.ఇ. కె.తమ్మిరెడ్డి, డి.ఇ. వి.వెంకటరెడ్డి, సిఐ ఎస్.ధనుంజయరావు,రూరల్ ఎస్.ఐ. ప్రయోగమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఆర్చరీ క్రీడాపోటీలకు అనూహ్య స్పందన

విశాలాంధ్ర-సీతానగరం: అండర్ 14, 17, 19 బాలురు-బాలికల రాష్ట్రస్థాయి 67వ ఆర్చరీ క్రీడాపోటీలు సీతానగరం మండలంలోని జోగమ్మపేటలోగల డాక్టరు బి.ఆర్ అంబేద్కర్ గురుకులంలో శనివారం ప్రారంభమయ్యాయి. దీనికి 13 జిల్లాలకు చెందిన 500 మంది క్రీడాకారులు హాజరయ్యారు. క్రీడలను జ్యోతి ప్రజ్వలనచేసి పార్వతీపురం ఎమ్మెల్యే అలజంగి జోగారావు, ఎమ్మెల్సీ పాకలపాటి రఘు వర్మ,పార్వతీపురం మన్యం జిల్లా జాయింట్ కలెక్టర్ గోవిందరావు, జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్ లు ప్రారంభం చేశారు. క్రీడాకారులంతా మార్చ్ పాస్ట్ చేసి గౌరవవందనం ఇవ్వగా, వాటిని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలతోపాటు జిల్లా అధికారులు స్వీకరించారు. ఆనంతరం జరిగిన సమావేశంలో వారంతా మాట్లాడుతూ క్రీడలు వల్ల విద్యార్థులలో మానసిక వికాసం, జ్ఞాపక శక్తి పెరుగుతుందన్నారు. క్రీడలపట్ల విధార్థినీ విద్యార్థులలో ఆసక్తి పెరగడం చాలా సంతోషమన్నారు. క్రీడలలో పోటీ తత్వాన్ని పెంపొందించుకొని మంచి ఫలితాలు సాధించాలని కోరారు.క్రీడలు వల్ల ఐక్యత,ఆరోగ్యం, క్రమశిక్షణ పెరుగుతుందన్నారు.అనంతరం వారంతా అర్చరీనీ బాణాలు వేసి ప్రారంభం చేశారు.ఈకార్యక్రమంలో ఎంపిపి ప్రతినిది బలగ శ్రీరాములు, జెడ్పీటీసీ బాబ్జి,సర్పంచ్ కె .సింహాచలం, ఎంపిటిసి జగదీష్,ఎంఈఓలు సూరిదేముడు, వెంకటరమణ, సాంఘీక సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ ఈశ్వరరావు, ప్రతిభ కళాశాల ప్రిన్సిపాల్ పోల వెంకటనాయుడు, జిల్లాలోని ఎంఈఓలు, ఉన్నత పాఠశాలల హెచ్ఎంలు, పిడిలు లంక వెంకట రమణ, డిటి గాంధీ, కె వాసుదేవరావు, ఎం వాసు దేవరావునాయుడు, ఎం .రామకృష్ణ,మురళీ కృష్ణ,వైకుంఠం,దానమ్మ, అరుణజ్యోతి, అప్పల నాయుడు తదితర పిడిలు, పిఈటిలు, వ్యాయామ ఉపాధ్యాయులు, 13జిల్లాల క్రీడాకారులు హాజరయ్యారు. మూడు రోజులుపాటు ఈక్రీడలు జరుగుతాయని జిల్లా విద్యాశాఖాధికారి ఎస్ ప్రేమ్ కుమార్ తెలిపారు.

వికలాంగులకు ట్రై సైకిళ్ళ పంపిణీ

జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-మెరకముడిదాం: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఐదుగురు వికలాంగులకు ట్రై సైకిళ్ళను శనివారం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వికలాంగ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ వికలాంగులు అభివృద్ధి, సంక్షేమం కోసం వైసీపీ ప్రభుత్వం అనేకపథకాలు ప్రవేశపెట్టిందన్నారు. వికలాంగులకోసం త్రీ వీలర్ స్కూటీలు, ట్రై సైకిళ్లతో పాటు అనేక పథకాలు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకా లను వికలాంగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమం ఎంపిడిఓ ఎం రత్నం, మండల వైసీపీ నాయకులు టి వేణుగోపాలరావు, కోట్ల వెంకటరావు, ఎస్ వెంకటరమణ రాజు, బి నరేష్, కె శివరామకృష్ణ ప్రసాద్ , సర్పంచ్ లు, ఎంపిటిసిలు, మండల స్తాయి అన్ని శాఖలు అధికారులు పాల్గొన్నారు.

టీడీపీ ఇంచార్జ్ కిమిడి నాగార్జున

పలు గ్రామాల్లో పరామర్శలు

విశాలాంధ్ర -మెరకముడిదాం: మెరకముడిదాం మండలం పలు గ్రామాల్లో పరామర్శలు చీపురుపల్లి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి కిమిడి నాగార్జున, సోమ లింగాపురం గ్రామానికి చెందిన ఎస్ రమణ రాజు, ఎం.రాయవలస గ్రామానికి చెందిన పిన్నింటి అప్పలనాయుడు ను రామయ్యవలస గ్రామానికి చెందిన ఎక్స్ సర్పంచ్ అప్పలస్వామి ను భగీరధిపురం గ్రామానికి చెందిన చోడవరపు మహేష్‌ను అనారోగ్యంతో ఉండటం వలన పరామర్శించడం జరిగింది. కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాడ్డే సన్యాసినాయుడు మండల రమణ మోహన్ రావు, పిన్నింటి సన్యాసినాయుడు చోడవరపు బంగారు నాయుడు, చల్ల శ్రీరామ్, రామకృష్ణ స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డుప్రమాదంలో హోమ్ గార్డు రమేష్ మృతి

విశాలాంధ్ర-సీతానగరం: స్థానిక పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా (ఎస్‌ఐ వాహనం జీపు డ్రైవర్ గా) పనిచేస్తున్న పిట్టల రమేష్ (47) శనివారం వేకువ జామున విశాఖ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. ఈనెల 22న రమేష్ విధులు ముగించుకొని రాత్రి 11గంటల సమయంలో బొబ్బిలిలో గల తన ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా లచ్చయ్యపేటకు వద్ద ప్రమాదవశాత్తు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన రోడ్డుపైపడి తలకు బలమైనగాయం తగిలింది. స్థానికులు ఆయన్ని వెంటనే బొబ్బిలి ఆసుపత్రికి తీసుకొని వెళ్లగా అక్కడి వైద్యుల సిఫార్సుమేరకు విశాఖ కేజీహెచ్ కు తరలించారు. పార్వతీపురం మన్యం జిల్లాలోని నరిసిపురం గ్రామానికి చెందిన రమేష్ 2001లో హోంగార్డుగా చేరి మంచివ్యక్తిగా అందరి మన్ననలు పొందాడు. అతడు సీతానగరం, బొబ్బిలి, పార్వతీపురం, విజయనగరం తదితర పోలీస్ స్టేషన్లో పనిచేశాడు. అతని భార్య కుమారి గృహిణి కాగా, ఇద్దరు పిల్లలున్నారు. ఒకబ్బాయి బి.టెక్ చదువుతుండగా, మరొకఅబ్బాయి పది చదువుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కుటుంబ యజమాని రమేష్ చిన్నవయస్సులోనే మృతి చెందడంపట్ల కుటుంబసభ్యులు రోదన వర్ణనాతీతం. అందరితో కలిసి సరదాగా ఉండే రమేష్ మృతినివారంతా జీర్ణించుకోలేక పోతున్నారు. నరిసిపురం, గుచ్చిమిలో విషాదఛాయలు నెలకొన్నాయి. కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ సోమేశ్వరరావు తెలిపారు. విశాఖ కేజీహెచ్ లో శనివారం పోస్టుమార్టం నిర్వహించి మృత దేహాన్ని బంధువులకు అప్పగించామని పోలీసులు తెలిపారు. రమేష్ మృతిపట్ల సీతానగరం పోలీస్ స్టేషన్ సిబ్బంది, జిల్లాలోని హోం గార్డులు, పలువురు పోలిస్ సిబ్బంది ప్రగాఢసంతాపంను వ్యక్తం చేశారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వానికి రెండు కళ్ళు

ఏపి టిడ్కో చైర్మన్

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: ప్రభుత్వానికి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్ళు లాంటివని అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర టిడ్కో చైర్మన్ జమ్మాన. ప్రసన్నకుమార్ అన్నారు. శనివారం బలిజిపేట మండలంలోని అరసాడ, పదమాయవలస, నారాయణపురం గ్రామాలలో రాష్ట్రానికి జగన్‌మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రిగా ఎందుకు కావాలో కార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామ నాయకులతో సమావేశం అయ్యారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యార్థుల చదువు భాద్యతను తీసుకుంటూ అమ్మఒడి ఫీజు రేయింబర్సుమెంట్ లాంటి కారక్రమాలు రైతులకు రైతు భరోసా లాంటి కార్యక్రమంలతో పాటు మహిళలు కు ఆసరా, చేయూతలాంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమం లు అందిస్తున్న ప్రభుత్వం వైఎస్ జగన్ ప్రభుత్వం మాత్రమే అన్నారు. ఈ కార్యక్రమం లో ఆరాసాడా ఎంపిటిసి గుల్ల ప్రభావతి రాజు మాజీ సర్పంచ్ లు పాపినాయుడు, జగదీశ్, నారాయణ పురం మాజీ సర్పంచ్ ప్రసాద్ పదమయవలస వైస్ సర్పంచ్ అప్పలనాయుడు వెంకట రమణ బలిజిపేట వర్తక సంఘ ప్రముఖులు పట్నాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగమ్మపేట ప్రాధమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జోగిపేట సర్పంచ్ కళ్యంపూడి సింహాచలం శనివారం ఆకస్మిక సందర్శన చేసి పరిశీలించారు. శుక్రవారం జిల్లా విద్యాశాఖాధికారి ప్రేమ్ కుమార్, ఎంఈఓ లు వెళ్లి ఆకస్మికంగా తనిఖీ చేసిన సమయంలో సంతృప్తి లేదని తెలుసుకొని తాను వెళ్లినట్లు సర్పంచ్ చెప్పారు. పిల్లలకు మంచి భోజనం పెట్టాలని సూచించారు. పాటశాల హెచ్ ఎం కు,మధ్యాహ్న భోజన పథకం సిబ్బందికి సూచనలు చేశారు.

ఓట్లు నమోదుపై మరింత దృష్టి సారించండి

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-జామి: ఓట్లు నమోదులో బిఎల్‌వోలు, అధికారులు తగిన శ్రద్ధ వహించాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, గజపతినగరం ఇఆర్‌వో వెంకటేశ్వర్లు సూచించారు. శనివారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని అకస్మి కంగా తనిఖీ చేసారు. ఈసందర్భంగా 24కు సంభందించి స్పెషల్ సమ్మరీ రివిజన్(ఎస్-ఎస్ఆర్)పై సమీక్షించారు. నియోజకవర్గ పరిదిలోని గ్రామాలలో జరుగుతున్న ఓట్లు నమోదు, తొల గింపుపై ఆరాతీసారు. ఓట్లు విషయంలో వస్తున్న క్లెయింలను ఎప్పటి కప్పుడు పరిష్కరించేలా దృష్టి సారించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో భాగంగా పోలింగ్ కేంద్రాల విషయమై చర్చించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జి.హేమంత్‌కుమార్, డిటి సునీత, ఆర్ఐ శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆయిల్ ట్యాంకర్ ను ఢీ కొట్టిన లారీ : డ్రైవర్ మృతి

విశాలాంధ్ర-గజపతినగరం: మండలంలోని మరుపల్లి గ్రామం వద్ద జాతీయ రహదారిపై శనివారం రాత్రి టాంకర్ ను వెనుక నుండి లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆయిల్ ట్యాంకర్ డ్రైవర్ ఉత్తరప్రదేశ్ కి చెందిన బబుల్ యాదవ్(35) తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ అతడ్ని 108 సిబ్బంది జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ అక్కడ మృతి చెందాడు.

విద్యార్థులు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలి

విశాలాంధ్ర-పార్వతీపురం టౌన్: విద్యార్థులు ప్రశ్నించడం అలవాటు చేసుకోవాలని ప్రముఖ కవి, రచయిత గంటేడ గౌరునాయుడు మాష్టారు విద్యార్థులకు పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ దినోత్సవం నవంబర్ 26 ను పురష్కరించుకొని శనివారం పార్వతీపురం ఎస్వీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రశ్నించినప్పుడే బ్రతుకులు బాగుపడతాయని తెలిపారు. జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపక సభ్యులు జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అదికారి డాక్టర్ ఎంవీఆర్ కృష్ణా జీ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందు పరిచిన ఆంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ చలపతిరావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కమిటీ సభ్యులు పి.రంజిత్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు, యువత రాజకీయాల్లో కి రావాలని పిలుపునిచ్చారు.ఈ సదస్సుకు వేదిక జిల్లా కార్యదర్శి డి.చంద్రమౌళి అధ్యక్షత వహించగా, సభ్యులు డి.సంతోష్ కుమార్ తదితరులుపాల్గొన్నారు. ఈసందర్భంగా 'డాక్టర్ బ్రహ్మారెడ్డి రచించిన"భారత ప్రజలమైన మేముఈ దేశానికి యజమానులం"అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

లింగ వివక్షతకు వ్యతిరేకంగా వెలుగు సిబ్బంది ర్యాలీ

విశాలాంధ్ర-పాచిపెంట: సేర్ప్ ఆదేశాలు మేరకు జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా వైయస్సార్ క్రాంతి పథకం సిబ్బంది శనివారం మండల కేంద్రం పాచిపెంటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపీఎం ఈ. జయకుమార్ మాట్లాడుతూ సమాజంలో అడ మగ అనే తేడా లేకుండా చూడాలని, మహిళలు పై దాడులు జరిగినప్పుడు ఉమ్మడిగా ప్రతి ఘటించలని, బాల్య వివాహాలు అరికట్టాలని, అన్నారు. మండలంలో 36 గ్రామ సంఘాలులో సోమవారం నుండి నెల రోజులు పాటు సమావేశాలు నిర్వహించి పై అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్. డి సీసీ లక్ష్మణా రావు సీసీలు మహిళ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పల్లె పల్లెకు జనసేన కార్యక్రమం

విశాలాంధ్ర-గజపతినగరం : పల్లె పల్లెకు జనసేన కార్యక్రమంలో భాగంగా శనివారం మండలంలోని కె ఎస్ ఆర్ పురం లింగాలవలస తుమ్మిక పల్లి గ్రామంలో జనసేన పార్టీ గజపతినగరం మండల పార్టీ అధ్యక్షులు మునకాల జగన్నాధ రావు ఆధ్వర్యంలో జనసేన సిద్ధాంతాలను ప్రజలకు తెలియజేయడం జరిగింది ఇప్పుడున్న పరిస్థితుల్లో అరాచక పాలనను అంతమొందించాలంటే నీతి నిజాయితీగల పవన్ కళ్యాణ్ కి మద్దతు ఇచ్చి జనసేన ను గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసైనికులు అనంత్ యశ్వంత్ సాయి లోకేష్ పైల చిన్న వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి

విశాలాంధ్ర-రామభద్రపురం: రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవ్వడం ఎంతో అవసరమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. శనివారం సాయంత్రం మండల కేంద్రంలో కర్ని, వీధి, కూరకల వీధి,లోబాబు సూర్యుటి భవిష్యత్తుకు గ్యారంటీ అనే కార్యక్రమ ములో భాగంగా బాగంగాంగ, ప్రజలుకు 6 గ్యారంటీలపై వివరించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో పూస్తే 3 మూడు గ్యాస్, సిలిండర్లు, మహిళలకు ఉచితముగా ప్రయాణము వంటి పథకాలపై వంటి పథకాలిపై వివరించారు. ఈ కార్యక్రమంలో టీ డి పి కార్యకర్తలు పాల్గొన్నారు.

పోలింగు బూతుల తనిఖీకి సెక్టోరియల్ అధికారుల నియామకం

విశాలాంధ్ర-పార్వతీపురం: జిల్లాలో 2024సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా పోలింగు బూతుల పరిశీలనకు 160మంది మండల అధికారులను సెక్టోరియల్ అధికారులుగా నియామకం చేస్తూ జిల్లా ఎన్నికల అధికారి అయిన జిల్లా కలెక్టర్ నిషాంత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.రాష్ట్ర ఎన్నికల అధికారి అదేశాలు మేరకు సెక్టో రియల్ అధికారులను నియమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రకియను అత్యవసర ప్రక్రియగా భావించాలని ఈఉత్తర్వులలో తెలిపారు.పాలకొండ(10) ఎస్టీ శాసన సభ నియోజక వర్గంకు38మంది, కురుపాం(11) ఎస్టీ నియోజక వర్గంకు 47మంది,పార్వతీపురం(12) ఎస్సీ నియోజక వర్గంకు 40మంది, సాలూరు(13) ఎస్టీ నియోజక వర్గంకు 35మంది అధికారులను నియామకం చేశారు. వీరికి ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

అకాల వర్షంతో నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

నీటమునిగిన పంటను సచివాలయ అధికారులు పరిశీలించాలి

టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ

నీట తడిచి మొలకొచ్చిన వరి కంకులు చూపుతున్న క్రిష్ణ, రైతులు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఇటీవల కురిసిన అకాల వర్షంతో తీవ్రంగా నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గొంప క్రిష్ణ కోరారు. శృంగవరపుకోట మండలం, వెంకటరమణపేట గ్రామ శివారు వల్లయ్య చెరువు ఆయకట్టు కింద వర్షం కారణంగా నీట మునిగి మొలకొచ్చిన వరిపంటను టీడీపీ నాయకులు, రైతులతో కలిసి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా నీట తడిచి మొలకలొస్తున్న వరి పంట విషయమై వెంకటరమణపేట సచివాలయ వ్యవసాయ సిబ్బందితో గొంప క్రిష్ణ ఫోనులో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం కురిసిన భారీ వర్షంతో సుమారు 25 ఎకరాల పరిధిలో కోసిన వరి పంట నీట మునిగిందని, ఈ కారణంగా నష్టపోయిన అన్నదాతలను గుర్తించే పనిని ప్రభుత్వం, ఉన్నతాధికారులు చేయమన్నారా? లేదా?, నీటమునిగిన వరి పంటను ఎప్పుడు పరిశీలిస్తారని ప్రశ్నించారు. అనంతరం స్థానిక విలేకరులతో క్రిష్ణ మాట్లాడుతూ నష్టపోయిన రైతులను వెంటబెట్టుకుని జిల్లా కలెక్టరుని కలిసి రైతుల గోడు వినిపిస్తామని గొంప క్రిష్ణ స్పష్టం చేశారు. పండిన వరి పంట నీటమునగడంతో పెట్టిన పెట్టుబడులు రాని పరిస్థితి రైతులకు దాపురించిందని, వెంటనే ఆదుకోవాలని, మొలకొచ్చిన వరి పంటను ప్రభుత్వమే ఎటువంటి ఆంక్షలు లేకుండా నేరుగా కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రైతులు డబ్బి శివకృష్ణ, సత్తిబాబు, రామసత్యం తదితరులు మాట్లాడుతూ భారీ వర్షంతో కష్టపడి పండించిన పంట నీటిపాలవుతోంది. పంట నీళ్లలోనే ఉండడంతో వడ్లు మొలకెత్తాయి. ఎకరాకు రూ.20 వేలకు పైగా ఖర్చు పెట్టి వరి పంట సాగు చేశామని, తీరా చేతికొచ్చే దశలో పంటంతా పూర్తిగా మునిగిపోయి వడ్లన్నీ మొలకెత్తు తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ఆరుగాలం కష్టించి పెట్టుబడులు పెట్టి చేతికొచ్చిన సమయంలో వరి పంట కళ్లెదుటే నీటమునగడంతో నష్టం వాటిల్లినట్లు రైతులు వాపోయారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వం త్వరితగతిన పంట నష్టపోయిన రైతులను గుర్తించి ఆదుకోవాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి క్రిష్ణ వెంట రాయవరపు చంద్రశేఖర్ (విశాఖ పార్లమెంట్ ఉపాధ్యక్షులు), జుత్తాడ రామసత్యం (శృంగవరపుకోట మండల పార్టీ సెక్రటరీ), ఆదారి రమేష్ (ఎస్.కోట టౌన్ చీఫ్ సెక్రటరీ), మాదిబోయిన మంగరాజు (ఎస్.కోట టౌన్ టీడీపీ పార్టీ ఉపాధ్యక్షులు), గనివాడ సన్యాసినాయుడు (వినాయకపల్లి సర్పంచ్), కోరుకొండ శ్రీనివాస్ రావున(వసి మాజీ సర్పంచ్), మందా త్రినాధ్(మామిడిపల్లి పార్టీ ప్రెసిడెంట్), శివ(కొత్తూరు టీడీపీ నాయకులు), ముక్క రామకృష్ణ(తెలుగు యువత అధ్యక్షులు-వేపాడ) వెంకటరమణపేట గ్రామ రైతులు ఉన్నారు.

భారీ వర్షంతో నీట తడుస్తున్న కోసిన వరి

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు రక్షణకై ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

సిటూ జిల్లా ప్రధాన కార్యదర్శి కే, సురేష్

విశాలాంధ్ర-వంగర : వంగర మండల కేంద్రంలో శనివారం జరిగిన 2వ భవన నిర్మాణ కార్మిక సంఘం మహాసభలో కార్మికులు ఐక్యపోరాటానికి సిద్ధం కావాలని సిటూ నాయకులు పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి సురేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమణ వీరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భవనిర్మాణ కార్మికులకు చేసిన అన్యాయానిపై భవిష్యత్తు పోరాటాలను సిద్ధం అవుతున్నార నీ, అనే క ఏళ్లు గా పోరాడి సాధించుకున్న భవనిర్మాణ కార్మికుల సంక్షేమ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం నీరుగాద్చే ప్రయత్నం చేయడం దుర్మార్గమని చర్యని, జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో 40 లక్షల భవనిర్మాణ కార్మిక కుటుంబాలు సంక్షేమ బోర్డు ద్వారా ఉన్న సంక్షేమాన్ని అనుభవించే పరిస్థితి లేదని, 2009లో రాజశేఖర్ రెడ్డి హయాంలో ఏర్పాటు చేసిన సంక్షేమ పోర్టును జగన్మోహన్ రెడ్డి తూట్లు పడచడము సిగ్గుచేటని, తెల్లవారితే రాజన్న రాజ్యం తెస్తామని చెప్పడం ఇదేనా అని ప్రశ్నించారు, నూతన కమిటీనీ మహాస.భ లో అధ్యక్ష కార్యదర్శులు ఆదినారాయణ, గౌరి నాయుడు, శ్రీనివాసరావు, రామ రావు తో పాటు 20 మంది నీ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక జరిగింది.

పోరాటాలు చేసి సాధించుకున్న సంక్షేమాన్ని నీరుగారుస్తున్న వైసీపీ

వంగర : భవన నిర్మాణ కార్మికులు పోరాటం చేసి సాధించుకొన్న సంక్షేమ కార్యక్రమాలను నీరుగారుస్తుందని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు తమ్మినేని సూర్యనారాయణ, సిఐటియు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి శంకర్రావు కే. సురేష్ మండిపడ్డారు. శనివారం భవన నిర్మాణ కార్మికులమహా సభలో వారు ప్రసంగిస్తూ పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వారు ప్రభుత్వం పై మండిపడ్డారు. అనంతరం వంగర మండల భవన నిర్మాణ నూతన కమిటీనీ మహాసభలో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులు ఆదినారాయణ, గౌరు నాయుడు, శ్రీనివాసరావు, పారిశర్ల రామారావు తో పాటుగా,మరో 20 మందితో గల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సిహెచ్ రామమూర్తి నాయుడు,విశ్వనాథం, త్రినాదులు, మండలం గల భవన నిర్మాణ, తదితర కార్మికులు పాల్గొన్నారు.

వట్టి గెడ్డ రిజర్వాయర్ ను సందర్శించిన జనసేన పార్టీ

విశాలాంధ్ర-కురుపాం: తూతూమంత్రంగానే వట్టిగెడ్డ రిజర్వాయర్ మరమ్మత్తు పనులు చేపట్టారని కురుపాం నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు ఆరోపించారు. శనివారం జనసేన నాయకులతో కలిసి జియ్యమ్మవలస మండల పరిధిలో గల రావాడ వట్టిగెడ్డ రిజర్వాయర్ ను సందర్శించారు. ఈ సంధ్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రిజర్వాయర్ అభివృద్ధి కొరకు జైకా నిధులు (సుమారుగా 44 కోట్లు) రిలీజ్ కావటం జరిగిందని స్థానిక ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి ఈ మొత్తం గ్రాంట్ లో సుమారుగా 7 కోట్లు వరకు మరమ్మత్తు పనులు చేసినట్లు చెప్పుకుంటున్నారని ,పూర్తి స్థాయిలో పనులు కాకపోవడం వలన ఈ వట్టిగెడ్డ రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో గల వ్యవసాయ రైతులు సరైన సమయానికి నీరు అందకపోవడం వలన డ్యాం కు సంబందించిన ఎడమ కాలువ పూడికతీత పనులు రైతులంతా ఏకమై వారి సొంత నిధులతో పనులు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు.తక్షణమే పనులు పునఃప్రారంభం చేయాలని ప్రభుత్వాన్ని, స్థానిక వైసీపీ ఎమ్మెల్యేను డిమాండ్ చేశారు. అనంతరం జనసేన నాయకులు జియ్యమ్మవలస మండల అధ్యక్షులు వారణాశి.శివకుమార్, కార్యనిర్వహణ కార్యదర్శి నేరేడుబిల్లి వంశీ, పెంట.శంకరరావు మాట్లాడుతూ 2024లో జనసేన టిడిపి ఉమ్మడి ప్రభుత్వము ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఐటి కోఆర్డినేటర్ లచ్చిపతుల.రంజిత్ కుమార్, మండల నాయకులు వావిలపల్లి రాజేష్ , గంటేడ.భార్గవ, జనసైనికులు, రైతులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లనిర్మాణాలు వేగవంతం చేయాలి



విశాలాంధ్ర-నెల్లిమర్ల: జగనన్న ఇళ్ల నిర్మాణాలు త్వరిత గతిన పూర్తిచేయాలని జిల్లా హౌసింగ్ అధికారి శ్రీనివాస్ కోరారు. నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి పంప్ హౌస్ పక్కనున్న జగనన్న కాలనీలోని ఇళ్ల నిర్మాణాలను శనివారం పరిశీలించారు. అసంపూర్ణగా ఉన్న 18 ఇళ్లను త్వరిత గతిన నిర్మాణాలు పూర్తిచేయాలని సూచించారు. లేదంట ఇళ్ల పట్టాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో హౌసింగ్ డిఇ మురళీ, ఎఇ పవన్ పాల్గొన్నారు.

27, 28 తేదీల్లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : ఈనెల 27, 28 తేదీల్లో విజయవాడ జింఖానా పార్కులో జరగనున్న మహాధర్నా కార్యక్రమాన్ని రైతులు, కార్మికులు, ప్రజలు యావన్మంది కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రాంబాబు పిలుపునిచ్చారు. ఎస్.కోట పట్టణంలోని రైతు బజార్ వద్ద రైతులు, కార్మికులతో కలిసి వాల్ పోస్టర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సులు ప్రకారంగా రైతులు పండించే పంటకు గిట్టుబాటు ధర కల్పించి 50 శాతం అదనంగా ఇవ్వాలని,ప్రతి మండలంలో కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయాలని, రైతు పంటలకు సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ఎరువులు ధరలు తగ్గించాలని తదితర డిమాండ్లు చేశారు. అలాగే జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని బడ్జెట్ ఎక్కువ కేటాయించి ఇంప్లిమెంట్ చేయాలని, జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 200 రోజులు పనులు కల్పించాలని, ప్రతి ఒక్కరికి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ సంస్థల్లో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని, నిరుద్యోగి యువకులను ఆదుకోవాలని, కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికుల కనీస వేతనం రూ.26వేల ఇవ్వాలన్నారు. అసమానతలు లేని సమాజాన్ని నిర్మించుకునేందుకు ప్రజలు, కార్మికులు, రైతులు యువతీ యువకులు అందరూ కదిలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మద్దిల రమణ, జిల్లా కమిటీ సభ్యులు గేదెల శ్రీను, రైతు సంఘ సభ్యులు పి.శ్రీను, టి.హరి, టి నాగమణి, పి.బంగారయ్య, పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విజయవాడలో జరిగే మహాధర్నా కు కదిలి రావాలి

వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్



విశాలాంధ్ర-గజపతినగరం : ఈ నెల 27, 28 తేదీలలో విజయవాడలో జరుగు మహా ధర్నాకు కదలిరావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్ పిలుపునిచ్చారు శనివారం మండలంలోని బంగారమ్మపేట గ్రామంలో రైతులు వ్యవసాయ కార్మికులు కరపత్రం విడుదల చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని హక్కులను హరిస్తున్నారని కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తూ రైతంగానికి గిట్టుబాటు ధర చట్టం చేయకుండా నెట్టేట ముంచుతున్నారని కార్మికులకు ఉపాధి హామీ పథకం నిధులు తగ్గించి వాళ్ళ బ్రతుకుల ను నాశనం చేయడానికి పూనుకున్నారన్నారు కావున ఈ విధానాలను అడ్డుకునేందుకు ఈనెల 27 28 తేదీల్లో జరుగు మహాధర్నా కు తరలిరావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బుగత సత్యనారాయణ తెర్లాపు కృష్ణ బుగత పైడిపనాయుడు సత్యం రాము పద్మనాభం తదితరులు పాల్గొన్నారు.

రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలి

పొలం బాట పట్టిన టిడిపి యువనేత గొంప కృష్ణ

విశాలాంధ్ర-వేపాడ : శుక్రవారం రాత్రి కురిసిన అకాల వర్షాలతో వ్యవసాయ రైతులు అపారమైన నష్టం వాటిల్లిందని ప్రభుత్వం తక్షణమే రైతులను ఆదుకోవాలని రాష్ట్ర టిడిపి కార్యదర్శి శృంగవరపుకోట నియోజకవర్గ యువనేత గొంప కృష్ణ డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం మండలంలోని పెద కృష్ణరాజపురం గ్రామంలో రైతులతో కలిసి పొలం బాట పట్టారు. అకాలంగా కురిసిన వర్షాలకు గ్రామానికి చెందిన నూతి పొలాల్లో నీళ్లలో మునిగిన వరి చేలను ఆయన పరిశీలించారు. అలాగే రైతులు ఆరుగాలాల కష్టపడి పండించిన వరి పంట శుక్రవారం రాత్రి కురిసిన వర్షం కారణంగా పూర్తిగా దెబ్బతిని ధాన్యం మొలకెత్తడంతో నష్టపోయామని ఆయన ముందు మొర పెట్టుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి యువనేత గొంప కృష్ణ మాట్లాడుతూ వర్షా బావ పరిస్థితిలతో పంట దశలో వర్షాలు లేక 50 శాతం మెట్ట పొలాలు పంట దెబ్బ తినగా పండిన కాస్త పంట నేడు అకాల వర్షాలతో పూర్తిగా వరి పంట దెబ్బ తినడం రైతులను నట్టేట ముంచినట్టే అన్నారు. అన్నదాతలు ఎకరాకు రూ.20 వేలకు పైగా పెట్టుబడి పెట్టి ఆరుగాలం కష్టపడి పండించిన వరి పంట చేతికందకపోతే రైతు వరి పండించకపోతే ప్రజలకు ఆహారం కొరత తప్పదని, అలాంటి రైతుకు ఎకరాకు రూ.40 వేలు ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం అందించాలన్నారు.అలాగే దెబ్బతిన్న వరి పంటను గ్రామ సచివాలయ వ్యవసాయాధికారులు పరిశీలించి పంట నష్టం అంచనా వేయాలని అన్నారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ దృష్టికి రైతులతో కలిసి తీసుకెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, బానాది ఎంపీటీసీ గొంప తులసి, టిడిపి సీనియర్ నాయకులు బల్లంకి నాగరాజు, రాయవరపు చంద్రశేఖర్ జుత్తాడ రామసత్యం, ముక్క రామకృష్ణ పెద్ద కృష్ణరాజపురం గ్రామ రైతులు ముమ్ములూరి అప్పలనాయుడు రొంగలి మధు సూదన్ రావు పలువురు రైతులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు నావంతు సాయం అందిస్తా

గ్రంథాలయానికి పుస్తకాలను అందజేసిన గొంపకృష్ణ

విశాలాంధ్ర-జామి: ఎస్‌కోట నియోజక వర్గంలో విద్యాభివృద్ధికి, నిరుద్యోగ యువతకు నావంతు సాయం నిరంతరం అందిస్తునే ఉంటానని యువనేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ అన్నారు. నియోజకవర్గంలో నిరుద్యోగ యువతకు అవసరమైన స్టడీమెటీరియల్‌ను అన్ని గ్రంథాలయాలకు అందిస్తున్న నేపథ్యంలో శనివారం జామి శాఖాగ్రంథాలయానికి ఆయన రూ.1వేలు విలువ కలిగినపుస్తకాలను ఆయన చేతుల మీదుగా అందజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే విద్యాసంకల్పం పేరుతో ప్రత్యేక పోటీని ఏర్పాటు చేసి ఎంపికైన 175మంది నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను అందజేసామన్నారు. అయినా గ్రంథాలయాలకు స్టడీ మెటీరియల్ అందజేస్తే మరింత మంది నిరుద్యోగులకు ఉపయోగపడతాయనే ఆశయంతో నియోజకవర్గంలోని అన్ని శాఖాగ్రంథాల యాలకు పుస్తకాలను అందజేస్తున్నామన్నారు. డిఎస్సీ, గ్రూప్-1, గ్రూఫ్-2, కానిస్టేబుల్ పరీక్షలకు ఎంతగానో ఈపుస్తకాలు ఉపయోగ పడతాయన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్, మాజీ సర్పంచ్, టీడీపీ పార్లమెంటరీ మహిళా విభాగం కార్యదర్శి ఇప్పాక వెంకటత్రివేణి, మాజీ మండలాధ్యక్షుడు రెడ్డి పైడిబాబు, జామికి చెందిననేతలు బొట్ట రమణ, ఎర్నిబాబుపెద్దాస్వామి, శిరికిపాలెం నేత సన్యాసినాయుడు, రిటైర్డ్ ఉపాధ్యాయులు కొల్లి సూర్యనారాయణ, వర్రి సత్యనారాయణ, గ్రంథాలయాధికారి స్వామినాయుడుతో పాటు గ్రామానికి చెందిన పలువురు యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏ.కే.జే.పాలెంలో ఇంటింటికికొళాయిల పనులు పూర్తి

-కే.ఆర్.పేట పంచాయతీకి అప్పగింత - గ్రామస్తుల హర్షం

విశాలాంధ్ర -వేపాడ: మండలంలోని కృష్ణారాయుడుపేట శివారు అంకాజోస్యుల పాలెం గ్రామంలో గ్రామీణ నీటిసరఫరా విభాగం అధికారులు ఇంటింటి కొళాయిల పనులు పూర్తి చేసి శనివారం పంచాయతీకి అప్పగించారు. జల జీవన్ మిషన్ లో రూ 7.86లక్షలు మంజూరు కాగా గ్రామంలోని 58ఇళ్లకు 58 ఇంటింటి కొళాయిలను,బోరు పాయింట్ పనులు పూర్తి చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేసారు.దాంతో అధికారులు ఘర్ ఘర్ జల్ గా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ చెల్లుబోని ముసల నాయుడు (బాలబాబు), ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈ దేవి, డిపి ఎంయూ ఆర్ లక్ష్మణ, ఎం రాఘవరావు, గ్రామ మాజీ సర్పంచ్ అలబోని పైడిబాబు, సచివాలయం సిబ్బంది, బోరు మెకానిక్ లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పోలమ్మను పరిశీలించిన వైద్యురాలు

-ఉన్నతాధికారులకు నివేదిక -విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని ముకుందపురం గ్రామానికి చెందిన సూరాతి పోలమ్మ దీన పరిస్థితిని బొద్దాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని ఎల్. రమాదేవి శనివారం ఓబులయ్యపాలెం గ్రామానికి వెళ్ళి పరిశీలించారు. విశాలాంధ్ర దినపత్రికలో మానవత్వం మంట కలిసింది, అనే శీర్షికన సూరాతి పోలమ్మ పై వచ్చిన కథనానికి ఆమె స్పందించారు. ఈ మేరకు పోలమ్మకు పింఛన్ కోసం జగనన్నకు చెబుదాంలో ఫిర్యాదు వచ్చిందని, అయితే ఆమె 75 ఎళ్ళ వృద్ధురాలు, బాగా ఆరోగ్యం క్షీణించి పైగా వేలిముద్రలు పడక పోవడం, కళ్ళు కనిపించకపోవడంతో కళ్ళు కూడా ఐరిస్లో స్కాన్ అవ్వకపోవడంతో పించన్ పునరుద్ధరించేందుకు అవకాశం లేనందున ఏమి చేయలేని పరిస్థితిలో ఉందని ఆమె తెలిపారు.పోలమ్మ విషయమై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళి ఆమె దీనస్థితికి గల కారణాలను నివేదిస్తామన్నారు. ముందుగా ఆమె ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసి తనిఖీ చేసి మందులు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఏ.యన్. ఎం. గౌరీ, హెల్త్ అసిస్టెంట్ వెంకటరావు, ఎం ఎల్ పి లు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థకు ఆనందగజపతి ఆడిటోరియం నిర్వహణ బాధ్యత

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఆనంద గజపతి ఆడిటోరియం నిర్వహణ బాధ్యతలను నగరపాలక సంస్థకు అప్పగిస్తూ కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ఆనంద గజపతి ఆడిటోరియం పరిసరాలను కమిషనర్ ఆర్ శ్రీరాములు నాయుడు శనివారం పరిశీలించారు. సహాయ కమిషనర్ ప్రసాదరావు,ఇంఛార్జి ఈఈ దక్షిణా మూర్తి, డిఈలు, ఏఈలతో కలిసి ఆనంద గజపతి ఆడిటోరియం లో ప్రస్తుతం ఉన్న పరిస్థితిని గమనించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ త్వరలో ఆనంద గజపతి ఆడిటోరియం నిర్వహణ విషయాన్ని కౌన్సిల్ దృష్టికి తీసుకొస్తామని, కౌన్సిల్ నిర్ణయాల మేరకు అభివృద్ధి చర్యలు చేపడతామని వెల్లడించారు. నిరుపయోగంగా ఉన్న మీసేవ కేంద్రాన్ని రోటరీ క్లబ్ స్వచ్ఛంద సంస్థకు అప్పగిస్తూ తద్వారా రీడింగ్ రూమ్ నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు.

ప్రతీ నాల్గో శనివారం సఖి

విశాలాంధ్ర-విజయనగరం: కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెలా నాలుగో శనివారము" సఖీ కార్యక్రమంలో" భాగంగా యూనిసెఫ్ మరియు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ మంగళగిరి సంయుక్తంగా నిర్వహించిన జూమ్ కాన్ఫరెన్స్లో బాల్య వివాహము మరియు దుష్ పరిణామాలు పై విజయనగరం జిల్లా పరిధిలో సఖి గ్రూప్ సభ్యులు ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా యూట్యూబ్ లింక్ ద్వారా జాయిన్ అయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా అలా మరియు శిష్య అభివృద్ధి మరియు సాధికారత అధికారి శ్రీమతి శాంత కుమారి గారు శ్రీమతి శ్రీలత గారు యూనిసెఫ్ హెల్త్ కాన్సల్టెంట్, డాక్టర్ ఆరతి ఎయిమ్స్ మంగళగిరి మరియు కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్ గా డాక్టర్ బి .వెంకట శివారెడ్డి గారు అసోసియేట్ ప్రొఫెసర్ మరియు జిల్లా వ్యాప్తంగా కిషోర్ బాలికలు పాల్గొన్నారు. ప్రతినెలా నాలుగో శనివారం ఒక అంశంపై బాలబాలికులకు ప్రత్యక్షంగా జూమ్ లింకు ద్వారా పరోక్షంగా యూట్యూబ్ లింక్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతుందని తెలియజేశారు.

మాజీ సైనికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మాజీ సైనికుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నేతాజీ మాజీ సైనికుల సంఘం అధ్యక్షుడు పి. గుణాకరరావు డిమాండ్ చేశారు. శనివారం కెఎల్ పురంలోని యూత్ హాస్టల్ లో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గాజులరేగలో మాజీ సైనికులకు సంభందించిన 15 ఎకరాల్లో నిర్మించాల్సిన ఇళ్ల స్థలాల నేటికి కొలిక్కి రాలేదన్నారు. ఫేమలీ పెన్షన్, వీర నారీ పెన్షన్లకు సంభందించిన కరస్పాండెన్స్ సకాలంలో జరిగని కారణంగా తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సిబ్బంది ఎక్కువ కాలం ఒకే దగ్గర పనిచేస్తుండడం వల్ల మాజీ సైనికుల పనుల విషయంలో అలసత్వాన్ని ప్రదర్శిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు తరహాలో సైనిక బోర్డు లో ఎక్కువగా మాజీ సైనికులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. తమ సైనిక సంఘ సభ్యులకు ఇతర సంఘ సభ్యులతో ఎటువంటి బేధాభిప్రాయాలు లేవని తమకు మాజీ సైనికుల సంక్షేమమే ముఖ్యమని స్పష్టం చేశారు. తాము సైనిక సంక్షేమ అధికారి, సిబ్బంది పై తాము ఎటువంటి అభ్యంతర, అనుచిత వ్యాఖ్యలు చేయలేదన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు అడపా శంకర్, పూర్ణ చంద్రరావు, శివకుమార్, ప్రకాష్ రావు, హరినాథ్, మన్మధరావు, ఏసుదాసు, శ్రీనివాసరావు మాజీ సైనికులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ రఘురాజు పాదయాత్రకు సంఘీభావం

తెలిపిన మాజీ జెడ్పిటీసీ జోగినాయుడు

విశాలాంధ్ర-శృంగవరపుకోట : విజయనగరం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు సి.ఎం. జగన్మోహన్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రి కావాలన్న దృఢమైన సంకల్పం తో ఎస్.కోట మండలం బొడ్డవర నుండి తిరుమలకు చేస్తున్న పాదయాత్రలో భాగంగా 18వ రోజు శనివారం విజయనగరం జిల్లా ఎస్.కోట మండల మాజీ జెడ్పీటిసి అల్లు జోగినాయుడు ఎమ్మెల్సీని కలిసి అభినందించి, సంఘీభావం తెలియజేసి పాదయాత్రలో పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా జోగినాయుడు మాట్లాడుతూ జగనన్న రెండో సారి ముఖ్యమంత్రి కావాలన్న దీక్షతో ఎమ్మెల్సీ రఘురాజు తిరుమలకు 830కిలోమీటర్ల పాదయాత్ర చేయడం హర్షణీయం అని కొనియాడారు. రఘురాజు ఆకాంక్ష నెరవేరాలని శ్రీవెంకటేశ్వర స్వామిని కోరుతున్నట్లు స్పష్టం చేశారు.

గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-రామభద్రపురం : గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడని స్థానిక ఎస్ఐ సురేందర్ నాయుడు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఒడిస్సా రాష్ట్రం బలంగిరి జిల్లా టిట్లాగర్ గ్రామానికి చెందిన చూచిత్ కుమార్ పాణిగ్రహి, పివి నాయర్ రాజేష్ లు కలిసి కారులో వైద్య పరీక్షలు నిమిత్తం విశాఖపట్నం వెళుతుండగా శుక్రవారం అర్ధరాత్రి నరసాపురం జంక్షన్ వద్ద ఒక లారీని ఓవర్ చేస్తుండగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి, అదే క్రమంలో వెనకనుంచి వెళ్తున్న వాహనాన్ని కారు ఢీకొనడంతో కారులో ఎడమ పక్క కూర్చున్న పాణిగ్రహి ప్రమాద స్థలంలోనే మృతి చెందాడు. కారు నడుపుతున్న డ్రైవర్ పీ వీ నాయర్ రాజేష్ కు గాయాలయ్యాయి. గాయపడిన రాజేష్ ను బాడంగి ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిమిత్తం జాయిన్ చేశారు. అలాగే మృతదేహాన్ని శవపంచినామా కొరకు ఆసుపత్రికి తరలించడం జరిగింది. మృతుడిబంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

టీడీపీ కార్యకర్త కుటుంబానికి గొంపకృష్ణ పరామర్శ



విశాలాంధ్ర-జామి: మండలంలోని జాగరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో అకాల మృతి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కరక అప్పలనాయుడు(42) కుటుంబాన్ని యువనేత, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గొంపకృష్ణ శనివారం పరామర్శించారు. జాగరంలోని అప్పలనాయుడు ఇంటికి స్వయంగా వెళ్ళిన ఆయన వారి కుటుంబసభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. మీకు టీడీపీ పార్టీ, తాము అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. పార్టీ పట్ల ఎంతో అంకిత భావం కలిగిన అప్పలనాయుడు అకాల మరణం పార్టీకి ఎంతో నష్టాన్ని కలిగిస్తోందని నేతలతో అన్నారు. ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు లగుడు రవికుమార్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు, సీనియర్ నేత రెడ్డి పైడిబాబు, మహిళా నేత ఇప్పాక వెంకట త్రివేణితోపాటు పలువురు స్థానిక నేతలు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర -నెల్లిమర్ల: కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ రామారావు కోరారు. మండలంలోని పారసాంలో శనివారం విక్షిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రయోజిత పథకాల కోసం అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా జలజీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్ యోజన, ప్రధాన మంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజన, ప్రధాన మంత్రి ముద్రా యోజన, పిఎం కిసాన్ తదితర కేంద్ర పథకాలపై ఎల్ఇడి స్క్రీన్ పై వివరించారు. కార్యక్రమంలో డిఎంఅండ్ హెచ్ఓ, మండల వ్యవసాయ అధికారి ఎం పూర్ణిమ తదితరులు పాల్గొన్నారు.

సుగుణకర్ రావు రాజకీయాల్లోకి రావాలి.

విశాలాంధ్ర -విజయనగరం టౌన్ ఇంతవరకు ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తించి ఎంతో మందికి సేవలందించిన సుగుణాకర్ రావు రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవలు అందించాలని గజపతినగరం నియోజకవర్గ మైనార్టీ విభాగం నాయకులు కోరారు.శనివారం ఉడా కాలనీ లో ఉన్న సుగుణాకర్ స్వగృహంలో సుగుణాకర్ రావును పూలమాలలతో ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా అధికారిగా ఉన్న సమయంలో ప్రజలకు విశేషమైన సేవలు అందించారని కొనియాడారు. వివాద రహితుడు గా..నిరాడంబరుడు నిస్వార్థ పరుడిగా ..సౌమ్యుడిగా అందరితోసఖ్యతగా ఉండే సుగుణాకర్ రావు రాజకీయాల్లోకి వస్తే మరింత మందికి సేవలు అందించే అవకాశం ఉందన్నారు. బొండపల్లి, గజపతినగరం, దత్తి రాజేరు, గంట్యాడ, మండలాలకు చెందిన క్రిస్టియన్ మైనార్టీ సంఘం నాయకులు మాట్లాడారు.ఈ సమావేశం లో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కెల్ల శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షులు తోటపల్లి బుజ్జిబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.సూరిబాబు పాల్గొన్నారు.

సత్య డిగ్రీ , పీజీ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్ డే ను సీనియర్ విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా జిల్లా అదనపు సూపెరెండేంట్ ఆఫ్ పోలీస్ అడ్మినిస్ట్రేషన్ ఆస్మా ఫర్హీన్, కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన తో మొదలుపెట్టడం జరిగింది. తరువాత సీనియర్ విద్యార్థులు, జూనియర్ విద్యార్థులు తమ కళాశాల అనుభవాలను, కళాశాలలో వారు పొందిన ప్రయోజనాలను తెలియజేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం వి సాయి దేవమణి కళాశాలలో అందిస్తున్న సౌకర్యాల గురించి, విద్యార్థులు ఈ మూడు సంవత్సరాలలో ఏ విధంగా తమ కెరీర్ ను అభివృద్ధి చేసుకోవాలో వివరించారు. సీతం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డీ వి రామమూర్తి విద్యార్థులు బాగా చదివి జ్ఞానవంతులు గాను విలువలతో కూడిన విద్య నేర్చుకొని తేజోవంతులుగా తయారు కావాలని విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యఅతిథి ఆస్మా ఫర్హాన్, కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశిభూషణరావు మాట్లాడుతూ విద్యార్థులు ఏటువంటి ఇతరమైన అలవాట్లకు లోనూ కాకుండా వారి యొక్క కెరీర్ పైన దృష్టి నిలపాలని, మొబైల్ ద్వారా ప్రయోజనం పొందాలి గాని దాని వలన నష్టం లేకుండా చూసుకోవాలని, ఏ పని చేసినా అంకిత భావం తో చేసినప్పుడే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. గేమ్స్ మరియు స్పోర్ట్ లో విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. అతిదులకు సత్కరించారు. మరియు శశి భూషణ రావుకి ఇటీవల జేఎన్టీయూ విజయనగరం కు ఎక్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ గా నియమితులు అయినందుకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఘనంగా సత్కరించారు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు.

ఉత్తమ విద్యనందిస్తాం...సమయానికి పాఠశాలకు

పంపండి : తల్లిదండ్రులకు విజ్ఞప్తి

విశాలాంధ్ర-కురుపాం: ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులందరికీ ఉత్తమ విద్యనందించేందుకు తామంతా సిద్ధంగా ఉన్నామని విద్యార్థులు ను సమయానికి పాఠశాల కు పంపాలని వ విద్యార్థుల తల్లిదండ్రులను ప్రిన్సిపాల్ వి.రామలక్ష్మి కోరారు. శనివారం మోడల్ స్కూల్‌లో ఉపాధ్యాయులు ,తల్లితండ్రులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నూతనంగా పదోన్నతిపై వచ్చి ప్రిన్సిపాల్ బాధ్యత చేపట్టడం జరిగిందని ఈఏడాది పది, ఇంటర్మీడియట్ లలో శతశాతం ఉత్తమ ఫలితాలు సాదించేందుకు తమ ఉపాధ్యాయ బృందం కృషిచేస్తుందని తల్లి తండ్రులు ఇందుకు బాధ్యతగా ఇంటి దగ్గర పిల్లలకు టివి, మొబైల్ లకు దూరంగా ఉంచుతూ పిల్లలు చదువును ఎప్పటికప్పుడు సమీక్ష చేయాలని కోరారు. పాఠశాలలో నిర్వహించే ప్రత్యేక తరగతులకు సమయానికి చేరుకునేందుకు సమస్తం సిద్ధంచేసి పంపాలని సూచించారు. గతంలో ఉపాధ్యాయులు కొరత తీవ్రంగా వేధించేదని ఈ ఏడాది ఆ సమస్యలు లేవని అన్ని సబ్జెక్టులకు ఉపాధ్యాయుల నియామకం జరిగిందన్నారు. ప్రధానంగా ఎస్సీ, బిసి హాస్టల్ ల విద్యార్థులు ,గ్రామాల్లో నుంచి వచ్చే వారు సకాలంలో హాజరు కావడం లేదని తల్లితం డ్రులు, వార్డెన్లు విద్యార్థులు ను హెచ్చరించమని సూచించారు. మధ్యాహ్న బోజన సరిగా లేదని ,ఆర్ ఓ ప్లాంట్ పనిచేయడం లేదని తల్లితండ్రులు ప్రశ్నించారు.. వీలైనంత త్వరగా మధ్యాహ్న బోజనం రుచికరమైన విధంగా చూస్తామని ,ఆర్ ఓ ప్లాంట్ మరమ్మతులు చేపట్టి స్వచ్ఛమైన త్రాగు నీరు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు ,తల్లి తండ్రులు పాల్గొన్నారు.

డిసెంబరు నెలాఖరు నుంచి రబీ సాగుకు మడ్డువలస నీరు

విశాలాంధ్ర-వంగర: మడ్డువలస జలాశ పథకం నుంచి రబీ సాగుకు డిసెంబరు నెలాఖరు నుంచి సాగు నీరు విడిచి పెడుతున్నారు.ఈ మేరకు సంబందిత అధికారులు తెలిపారు. డిసెంబరు నెలాఖరు నుండి మార్చి 15 వరకూ నీరువదలనున్నట్లు చెప్పారు. మూడు నాలుగు తడులకునీరిస్తున్నట్లు వివరించారు. అందుచేతను ఆయకట్టు రైతులు చిల్లర పంటలు వేసుకోవాలనీ మడ్డు వలస రెగ్యులేటర్ అస్సి టెంట్ ఇంజనీరు నితిన్ కుమార్ తెలిపారు. చోడిపంట మొక్కజొన్న, పెసర మినపమిరప, తదితర పంటలు వేసుకోవాలని రబీవరి సాగుకు నీరందించటం సాధ్యముకాదనీ ఇంజనీరింగ్ అధికారి చెప్పారు.డ్యాంలో నీరు గత ఏడాది ఉన్నంత నీర్ ప్రాజెక్టులో లేదని, అందుచేతను చిల్లరి పంటలను రైతులు వేసుకోవాలని సూచించారు డ్యాంలో నీరు గత ఏడాది ఉన్నంత నీర్ ప్రాజెక్టులో లేదని, అందుచేతను చిల్లరి పంటలను రైతులు వేసుకోవాలని సూచించారు. డ్యాంలో ఉన్నటువంటి నీరు గత ఖరీఫ్ అనంతరం ప్రాజెక్టులో రెగ్యులేటర్ గేట్లు మరమ్మ త్తులకులు నిమిత్తం ప్రాజెక్టులో నున్నటు వంటి నీటిని పూర్తిగా బయటకు,కొంత నీరు కుడి, ఎడమ కాల్వల ద్వారా విడచి పెట్టామని ఆయన తెలిపారు.అనంతరం రెగ్యులేటర్ లోని రోపులు, శీల్సు తదితర వాటిని అమర్చినట్లునితిన్ చెప్పారు. అనంతరం వర్షాబావ పరిస్థితులు, రెగ్యులేటర్ గేట్లు లీకులు వల్లను కొంత వాటర్ బయటకు పోవటంతో అనుకున్నంత నీరు డ్యాంలో చేరలేదుఅందుచేత నుఈ రబీ సాగుకు పూర్తిస్థాయిలో నీరు అందించలేమని, కేవలం చిల్లర పంటలకే నీరందించ నున్నట్లు ఎఈ నితిన్ స్పష్టం చేశారు.

ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండాలి : ఎంపిపి

విశాలాంధ్ర-భోగాపురం : ప్రభుత్వ శాఖలలో సంక్షేమ పథకాలు అన్నింటిని ప్రజలందరికి అందించేందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఎంపీపీ అనూషా రెడ్డి పిలుపునిచ్చారు. మండల సర్వసభ్య సమావేశం శనివారం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహించి చర్చించారు.అనంతరం ఎంపిపి మాట్లాడుతూ నవంబర్ 27 నుండి ధ్యానము కొనుగోలు ప్రారంభిస్తామని తెలిపారు. ఇళ్ల స్థలాలు పొందినవారు త్వరగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టే విధంగా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధులకు కోరారు. అలాగే జగనన్న కాలనీలలో నీటి సమస్యలు రాకుండా చూడాలని ఆదేశించారు. గడప గడప నిర్వహించిన గ్రామాలలో ప్రభుత్వం నుంచి వచ్చే నిధులును ఉపయోగించి త్వరగా గ్రామాలలో పనులు చేపట్టాలని అన్నారు. గ్రామాలలోకి 104 వైద్య సిబ్బంది వచ్చే టప్పుడు స్థానిక సర్పంచ్లు అందుబాటులో ఉండి పర్యవేక్షించాలని కోరారు. అలాగే అన్ని శాఖలకు సంబంధించి అధికారులుకు చూచనలు సలహాలు అందించి క్షేత్ర స్థాయిలో సమస్యలు ఉంటె వెంటనే తమ దృష్టికి తేవాలని తెలిపారు. అనంతరం ఈ సంవత్సరం బడ్జెట్, ను ఎంపీడీవో అప్పలనాయుడు సభలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ ను ఏవో బంగారయ్య సభ్యులకు చదివి వినిపించారు. సభ్యులందరూ బడ్జెట్ ను తీర్మానించి ఆమోదించారు. అనంతరం ఎంపీపీ తో సహా సభ్యులందరూ మహిళా సమాఖ్య ఏపీవో రమణ ఆధ్వర్యంలో లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ పడాల సత్యవతి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి, తాసిల్దార్ బంగార్రాజు, ప్రజా ప్రతినిధులు, వివిధ అధికారులు పాల్గొన్నారు.

బీజేపీ బూత్ కమిటీ మండల స్థాయి సమావేశం



విశాలాంధ్ర-మెంటాడ: మండలంలో శనివారం పార్వతీపురం జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ద్వారపరెడ్డి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు మెంటాడ మండలంలో బూత్ కమిటీ మండల స్థాయిసమావేశం ఏర్పాటు చేయడమైనది, ముఖ్య అతిథిగా నియోజకవర్గ కన్వీనర్ గొర్లె బానోజీరావు పాల్గొన్నారు.ఆయన మాట్లాడుతూ మండలం లో ప్రతి గ్రామంలో బూత్ కమిటీలు వేయాలని మోడీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకువెళ్లే బాధ్యత మనదరిపైన ఉందని అన్నారు.జనరల్ సెక్రటరీ పారిశర్ల అప్పారావు మాట్లాడుతూ మోడీ మనకు మూడు ఆయుధలను ఇచ్చారు. వాటిని ప్రజలలోకి మరింత బలంగా తీసుకువెళ్లి ప్రజాభిమానం చూరగొనెలా కృషి చేయాలని అన్నారు. బోని చెంద్రినాయుడు మాట్లాడుతూ పార్టీ అప్పగించిన బాధ్యతను తుచా తప్పకుండ పాటిస్తానని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షలు పైల సింహాచలం, కే. శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు నాలం రాంప్రసాద్, సూర్యనారాయణ, ఎస్సి మోర్చా అధ్యక్షులు జి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేక ర్యాలీ



విశాలాంధ్ర-భోగాపురం : లింగ వివక్ష లేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎం పి పి అనూష రెడ్డి పిలుపునిచ్చారు. లింగ వివక్ష నిర్మూలనపై శనివారం మహిళా సమాఖ్య ఏపీఎం రమణ ఆధ్వర్యంలో లింగ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లింగ వివక్ష ద్వారా మహిళ సంఖ్య తగ్గితే సంక్షోభం ఏర్పడుతుందన్నారు.బాలికలకు సమన అవకాశాలు కల్పించడం, బాల్య వివాహాల నివారణకోసం సమాజాన్ని చైతన్య పరచడం, వివక్ష లేకుండా బాలికలు ఎదగడానికి వారి హక్కులను కాపాడడానికి కృషి చేస్తామని అధికా రులు, ప్రజాప్రతినిధులతో మహిళా సమాఖ్య ఏపీఎం రమణ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీపీ సలహాదారు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పాడ శివారెడ్డి,వైస్ ఎంపీపీ పడాల సత్యవతి, తాసిల్దార్ బంగార్రాజు, ఎంపీడీవో అప్పలనాయుడు, ప్రజా ప్రతినిధులు, వివిధ అధికారులు పాల్గొన్నారు.

జెండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా ర్యాలీ

గరివిడి: స్థానిక మండల పరిషత్ ఆవరణంలో జెండర్ కాంపెయిన్ ని మండల ప్రత్యేక అధికారి ఎ విశ్వేశ్వరరావుచే ప్రారంభించి మహిళలు అందరిచే జెండర్ ప్రతిజ్ఞ చేయించి, ర్యాలీ చేశారు. ఈ జెండర్ కాంపెయిన్ ని ఈ నెల 25 వ తేదీ నుండి డిశంబర్ 22 వ తేదీ వరకు ప్రతి గ్రామంలో జెండర్ ఆధారిత హింస, బాల్యవివాహాలు, రక్తహీనత, ఆడపిల్లల విద్య ఈ నాలుగు అంశాలపై మహిళలకి అవగాహన కార్యక్రమాలు ఐసీడీఎస్ వైద్య సిబ్బంది సహకారం తో నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్, ఎంపీడీఓ, ఈఓపీఆర్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ లు ఇతర మండలస్థాయి అధికారులు, మహిళలు హాజరయ్యారు.

సమర శంఖారావం లో పాల్గొన్న కర్రోతు సత్యనారాయణ

విశాలాంధ్ర -భోగాపురం: గ్రామాలు అభివృద్ధి జరగాలంటే ముందుగా స్థానిక సంస్థలు ఆర్థికంగా పరిపుష్టం కావాలని విజయనగరం జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ అన్నారు. గ్రామాల అభివృద్ధికై రాష్ట్ర సర్పంచుల సంఘం, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ఆధ్వర్యంలో తిరుపతి లో జరుగుతున్న సమర శంఖారావం కార్యక్రమంలో విజయనగరం జిల్లా పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు స్థానిక సంస్థలకు విశేష అధికారాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పంచాయతీరాజ్ ఛాంబర్ వ్యవస్థాపక అధ్యక్షులు వై.వి.బి రాజేంద్రప్రసాద్ , రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ ప్రధాన కార్యదర్శి ప్రతాప రెడ్డి , రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యదర్శి గేదెల రాజారావు , సర్పంచ్ లు నాయకులు పాల్గొన్నారు.

సాదికార బస్సు యాత్ర సభాస్థలం పరిశీలించిన నాయకులు...

విశాలాంధ్ర-కురుపాం: ఈ నెల 29న కురుపాం లో సామాజిక సాధికార బస్సు యాత్ర...సభా స్థలి నీ పరిశీలించిన సాధికార బస్సు యాత్ర ఉత్తరాంధ్ర ఇన్ ఛార్జ్ లేళ్ల అప్పి రెడ్డి, ఎమ్మెల్సీ పెనుమత్స సురేష్ బాబు, నవరత్నాలు వైస్ చైర్మన్ అంకంరెడ్డి నారాయణ మూర్తి,కురుపాం ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి, పార్వతీ పురం మన్యం జిల్లా వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు పరీక్షిత్తు రాజు శనివారం పరిశీలించారు.

ఆరోగ్య శ్రీ పథకంపై అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-సీతంపేట: ఆరోగ్య శ్రీ పథకంపై ఆసుపత్రులకు వచ్చే పథకాలపై అవగాహన కల్పించాలని ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్లు డాక్టర్ అప్పారావు, డాక్టర్ ప్రకాష్ లు అన్నారు. శనివారం వివిధ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న ఆరోగ్యమిత్రలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్లు మాట్లాడుతూ ఆసుపత్రులకు వచ్చే గిరిజన ప్రజలకు ఆరోగ్య శ్రీ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య శ్రీ పథకంపై వారికి అవగాహన కల్పించాలని అన్నారు. ఆరోగ్య శ్రీ పథకంపై ఆరోగ్య మిత్రలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్యమిత్రలు తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఆటో డ్రైవర్లు తప్పని సరిగా నిబంధనలను పాటిం చాలని ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు అన్నారు శనివారం పట్టణంలోని అపెక్స్ జూనియర్ కాలేజ్, శ్రీ చైతన్య స్కూల్ మరియు సిటీ బస్టాండు వద్ద ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ఎం.దీపిక ఆదేశాలతో కళాశాలు, స్కూల్స్ వద్ద స్కూలు పిల్లలను తీసుకొని వచ్చే ఆటో డ్రైవర్లుకు, సిటీ బస్టాండు వద్ద ఆటో డ్రైవర్లుకు ట్రాఫిక్ ఎస్ఐ లోవరాజు కౌన్సిలింగు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ లోవరాజు మాట్లాడుతూ పరిమితికి మించి పిల్లలను ఆటోల్లోకి అనుమతించవద్దన్నారు. (అతివేగంతో వాహనాలను నడపవద్దని, ప్రమాదాలకు బాధ్యులు కావద్ద ని ఆటో డ్రైవర్లుకు ట్రాఫిక్ ఎస్ఐ లోవరాజు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ హెడ్ కానిస్టేబులు శ్రీనివాసరావు మరియు ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్ జూనియర్స్ కోకో పోటీలకు జిల్లా జట్లు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ఈనెల 26, 27, 28 తారీకులలో గుంటూరు జిల్లా నరసరావుపేట లో జరిగే సబ్ జూనియర్స్ కోకో పోటీలకు శనివారం జిల్లా నుండి బాలురు, బాలికలు జట్లు బయలుదేరడం జరిగింది. ఈ టోర్నమెంట్ కు క్రీడా దుస్తులను సత్తిబాబు బిల్డర్ క్రీడాకారులకు అందజేశారు .అలాగే బాయ్స్ మరియు బాలికల కోచింగ్ క్యాంపులను నేషనల్ స్కూల్ అధినేత ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తోండ్రిగి లో నిర్వహించడం జరిగింది. ఈ కోకో టీం నరసరావుపేటలో జరిగే సబ్ జూనియర్స్ ఛాంపియన్షిప్ సాధించాలని నేషనల్ స్కూల్స్ అధినేత సత్తిబాబు ఆకాంక్షించడం జరిగింది .ఈ కార్యక్రమంలో జిల్లా కోకో అసోసియేషన్ కార్యదర్శి చింత సత్యనారాయణ, సీనియర్ కోచ్ రమణమూర్తి , ట్రెజరర్ మల్లికార్జున రావు, ఆర్గనైజింగ్ కార్యదర్శి గోపాల్ , శ్రీను , కమలనాథ రావు ,రామకృష్ణ కోకో అసోసియేషన్ చైర్మన్ చిన్ననాయుడు , ప్రెసిడెంట్ పెనుమజ్జి విజయలక్ష్మి పాల్గొన్నారు.